Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

మంగళవారం, 22 ఏప్రిల్, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD



## గూగుల్‌లో వెతికి మరీ కడతేర్చారు

బెంగళూరు, ఏప్రిల్ 22: కర్ణాటకలో సంచలనం సృష్టించిన మాజీ డీజీపీ ఓం ప్రకాశ్ హత్య కేసులో రోజుకో కొత్త విష యం వెలుగు చూస్తోంది. తాజాగా గూగుల్‌లో వెతికి మరీ ఓం ప్రకాశ్‌ను భార్య పల్లవి హతమార్చినట్టు పోలీసులు తమ దర్యాప్తులో పేర్కొన్నారు. దీంతో కోర్టు పల్లవిని 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి అప్పగించింది. హత్య చేయడానికి ముందు ఎలా చంపాలి అన్న దానిపై పల్లవి ఐదు రోజులు గూగుల్‌లో పరిశోధన చేసినట్టు తెలిపా రు. ఓం ప్రకాశ్‌ను భార్య పల్లవి, కుమార్తె కృతి పక్కా పథకం ప్రకారమే కడతేర్చినట్టు పేర్కొన్నారు. ఓం ప్రకాశ్ హత్యకు పల్లవి మానసిక స్థితి ఎంత కారణమో.. ఆస్తి గొడవలు అంతే కారణమని పోలీసులు భావిస్తున్నారు.



# ముష్కర దాడి

### కశ్మీర్‌లో మళ్లీ పేలిన ఉగ్ర తూటా.. 28 మంది టూరిస్టుల మృతి

మంచుకొండల్లో ముష్కరమూక విరుచుకుపడింది. కుటుంబసభ్యులు, స్నేహి తులతో కలిసి మంగళవారం జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాం వెళ్లిన పర్యాటకులపై బుల్లెట్ల వర్షం కురిపించింది. విచక్షణా రహితంగా జరిపిన కాల్పుల్లో 26 మంది పర్యాటకులు మృత్యువాత పడ్డారు. ఎంతోమంది గాయాల పాలయ్యారు. ఉగ్రవాదులు కేవలం హిందువులను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపారని ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు.

హిందువులను పక్కకు రమ్మని మరీ ముష్కరులు దాడులకు తెగబడ్డారు. 'మీ వల్లే మా మతం ప్రమాదంలో ఉంది' అని ఉగ్రవాదులు తమతో అన్నట్టు బాధితులు పేర్కొన్నారు. కాల్పుల గురించి తెలుసుకున్న కేంద్రహెూంశాఖ మంత్రి అమిత్‌షా కశ్మీర్‌కు చేరుకుని మృతుల కుటుంబాలను పరామర్శించారు.

కాల్పుల ఘటనతో ప్రధాని మోదీ తన సౌదీ పర్యటనను రద్దు చేసుకుని భారత్‌కు తిరుగుపయనమయ్యారు. బుధవారం క్యాబినెట్ సెక్యూరిటీ కమిటీతో ప్రధాని భేటీ కానున్నారు. 2024 మే తర్వాత జమ్మూలో పర్యాటకులపై ఉగ్రదాడులు జరగలేదు. ఇటీవల పర్యాటకులపై జరిగిన అతిపెద్ద దాడి ఇదే.

## జమ్మూలో ఉగ్రదాడి

- 26 మంది పర్యాటకులు మృతి, పలువురికి గాయాలు
- మృతుల్లో ఇద్దరు విదేశీయులు
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- హెూం మంత్రికి ఫోన్ చేసిన ప్రధాని నరేంద్ర మోదీ
- దాడి తామే చేశామని ప్రకటించిన టీఆర్‌ఎఫ్
- జమ్మూకు వెళ్లి.. బాధితులను పరామర్శించిన కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా
- హిందువులనే లక్ష్యంగా చేసుకుని చంపిన ముష్కరులు
- 'మీ మోదీతో చెప్పుకో' అంటూ ఎద్దేవా చేసిన టెర్రరిస్ట్
- రాష్ట్రపతి, మంత్రులు, ట్రంప్ సంతాపం
- మోదీ సౌదీ పర్యటన రద్దు

**అనంతనాగ్, ఏప్రిల్ 22:** జమ్మూకశ్మీర్ లో ఉగ్రవాదులు మరోసారి పెట్రేగిపోయా రు. కొద్ది రోజుల నుంచి ప్రశాంతంగా ఉన్న జమ్మూలో మరోసారి అలజడి సృష్టించారు. ట్రెక్కింగ్‌కు వెళ్లిన



# ఈడీ కాలింగ్!

## 27న రండి..

- హీరో మహేశ్‌బాబుకు ఈడీ నోటీసులు
- బ్రాండ్ ప్రమోషన్ పారితోషికాలపై ఆరా!

**హైదరాబాద్, ఏప్రిల్ 22:** ప్రముఖ తెలుగు నటుడు మహేశ్ బాబు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ నెల 27వ తేదీన తమ ఎదుట హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొ న్నారు. రియల్ ఎస్టేట్ సంస్థలైన సాయిసూర్య డెవలపర్స్, సురానా ప్రాజెక్టు కంపెనీలకు ఆయన బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సంస్థల కేసు లకు సంబంధించే ఆయనకు ఈడీ నోటీసులిచ్చింది. సాయి సూర్య డెవలపర్స్, సురానా గ్రూప్ రియల్ ఎస్టేట్ కంపెనీలు పెద్ద మొత్తంలో ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ సంస్థలకు ప్రచారకర్తగా వ్యవహరించిన మహేశ్ బాబు ఆ రెండు కంపెనీల నుంచి పారితోషకంగా రూ. 5.9 కోట్లు తీసుకున్నారు. ఇందులో రూ. 3.4 కోట్లు చెక్ రూపంలో తీసుకోగా.. మరో 2.5 కోట్లు నగదు రూపంలో తీసుకున్నాడని వినికిడి. అయితే నగదు రూపంలో తీసు కున్న ఈ డబ్బు విషయంలోనే ఈడీ అనుమానం వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇందులో ఏమైనా మనీలాం డరింగ్ కోణం ఉందా? అనే విష యం తేల్చేందుకే ఈడీ మహేశ్ బా బుకు నోటీసులు జారీ చేసినట్టు స మాచారం. ఈ సంస్థల్లో పలు సందేహాత్మక లావాదేవీలు జరిగినట్టు ఇప్పటికే ఈడీకి ఆధారాలు లభించాయని.. మహేశ్ బాబుకు చెల్లించిన పారితోషకంలో ఏమైనా మనీలాండరింగ్ కుంభకోణం ఉందా అని ఈడీ అనుమానం వ్యక్తం చేస్తోంది.



# లక్ష మార్క్ దాటిన బంగారం ధర

### మరో రెండు వేలు పెరిగిన పుత్తడి

హైదరాబాద్‌లో 24 క్యారెట్స్ గోల్డ్ ధర రూ.1,01,350

# ఆమెదే అగ్రస్థానం

### యూపీఎస్సీ సివిల్స్-2024 తుది ఫలితాల్లో మెరిసిన మహిళా అభ్యర్థులు


- ఫస్ట్ ర్యాంక్‌తో సత్తా చాటిన ఉత్తరప్రదేశ్ అభ్యర్థి శక్తి దూబే
- 11వ ర్యాంకు సాధించిన వరంగల్ వాసి సాయిశివాని
- టాప్-10లో మనోళ్లు లేరు.. వందలోపు ర్యాంకుల్లో 6



**హైదరాబాద్, ఏప్రిల్ 22:** అఖిల భారత సర్వీసుల్లో నియామకాల కోసం యూపీ ఎస్సీ నిర్వహించిన సివిల్స్-2024 తుది ఫలితాలు మంగళవారం మధ్యాహ్నం విడుదలయ్యాయి. ఫలి తాల్లో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సహా టాప్-5 ర్యాంకుల్లో ముగ్గురు, టాప్-25 ర్యాం కుల్లో 11 మంది మహిళా అభ్యర్థులే ఉన్నారు. మొత్తం 1009 మందిని ప్రతిష్ఠాత్మక ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్, సెంట్రల్ సర్వీసెస్ గ్రూప్-ఏ, గ్రూప్-బీ సర్వీసులకు ఎంపిక చేసింది. వీరిలో

**టాప్‌టెన్ ర్యాంకర్లు వీరే..**

1. శక్తి దూబే
2. హర్షిత గోయల్
3. అర్చిత్ పరాగ్
4. షా మార్గి
5. ఆకాశ్ గార్గ్
6. కోమల్ పూనియా
7. ఆయుషీ బన్సల్
8. రాజ్‌కృష్ణ ఝూ
9. ఆదిత్య విక్రమ్ అగర్వాల్
10. మయాంక్ త్రిపాఠి



# కలిసి పనిచేద్దాం!

- హిరోషిమా, తెలంగాణ రెండూ పోరాటచిహ్నాలే
- కొత్త ఆవిష్కరణల కేంద్రంగా తెలంగాణ
- సాంకేతిక పురోగతిలో హిరోషిమా ప్రత్యేకం
- హిరోషిమా పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి
- పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై చర్చ
- ప్రీఫెక్చర్ అసెంబ్లీ హాల్‌ను సందర్శించిన సీఎం బృందం

**హైదరాబాద్, ఏప్రిల్ 22:** హిరోషిమాకు రావటం గౌర వంగా ఉందని, హిరోషిమా అంటే ఒక ఆశ అని, ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తే ఏదైనా సాధించవచ్చని ప్రపంచానికి నిరూపించిన నగరమని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. పెట్టుబడులకు కాకుండా పరస్పర సహకారం, భాగస్వా మ్యం గురించి మాట్లాడటానికి వచ్చామని, కలిసికట్టుగా మెరుగైన, పచ్చని, సమగ్రమైన ప్రపంచాన్ని నిర్మిద్దామ న్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, పరిశ్రమలు, ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలోని తెలంగాణ అధికారుల బృందం మంగళవారం జపాన్‌లోని హిరోషిమా ప్రీ ఫెక్చర్‌ను సందర్శించింది. ఈ సందర్భంగా హిరోషిమా డిప్యూటీ గవర్నర్‌తో వారు సమావేశమయ్యారు. రెండు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..హిరోషిమా ప్రభుత్వ ఆతిథ్యానికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శాంతితోపాటు సాంకే తిక పురోగతిలో హిరోషిమా ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు. తెలంగాణ కూడా కొత్త ఆవిష్కరణలు, సుస్థిర విధానాలు, శాంతియుత వాతావర ణానికి కట్టుబడి ఉందన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లా డుతూ.. తెలంగాణ, హిరోషిమా కలిసి పనిచేయ గలిగే రంగాలపై విస్తృతంగా చర్చలు జరిగాయన్నారు. వ్యర్థాల నుంచి ఇంధనం లాంటి క్లీన్ టెక్నాలజీ, మున్సిపాలిటీల్లో వ్యర్థాల ప్రాసెసింగ్, మురుగునీటి శుద్ధి, పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులు, అర్బన్ ఇన్నోవేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హైదరాబాద్‌లో విపత్తుల నివారణ డిజైన్లు, భూగర్భ మెట్రో ఇంజినీరింగ్, స్మార్ట్‌సిటీ సొల్యూషన్స్, పారిశ్రామిక సహకారం, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రానిక్స్, అధునాతన ఉత్పత్తుల తయారీకి హిరోషిమా ఆటోమోటివ్ అండ్ మొబిలిటీ కారిడార్ ఏర్పాటు

# అతిచేయొద్దు

- కొందరు పోలీసులు సీఎం ప్రైవేటు సైన్యంలా ప్రవర్తిస్తున్నారు
- మూడేళ్లలో అధికారంలోకి వస్తాం.. రిటైర్ అయినా వదిలిపెట్టం
- ఎన్‌హెచ్‌ఆర్సీ రిపోర్టు.. బాధ్యులైన పోలీసులను తొలగించాలి
- సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి: బీఆర్ఎస్ నేత కేటీఆర్



**హైదరాబాద్, ఏప్రిల్ 22:** మూడేళ్లలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుం దని, రేవంత్‌రెడ్డి ప్రైవేటు సైన్యంలా వ్యవహరిస్తున్న పోలీసు అధికారులను వదిలిపెట్టేది లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఎన్‌హెచ్‌ఆర్సీ రిపోర్టుతో లగచర్ల బాధ్యులైన పోలీసు లను సర్వీస్ నుంచి తొలగించాలని, బాధితులకు న్యాయం చేయకపోతే సుప్రీంకోర్టుకు వెళ్తామని చెప్పారు. చర్యలు తీసుకోకపోతే ఈ ఘటనకు కర్త కర్మ క్రియ రేవంత్ అండ్ కో అనుకోవాల్సి వస్తుందని అన్నారు. జాతీయ మానవ హక్కుల కమిషన్ నివేదిక సీఎం రేవంత్‌రెడ్డి చెంప మీద కొట్టిన ట్లు ఉందని అన్నారు. జాతీయ మానవ హక్కుల కమిషన్ నివేదిక తర్వాత లగచర్ల బాధితులు మంగళవారం హైదరాబాద్‌లోని నందినగర్‌లో కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ సభ కోసం వారు లక్ష రూపాయల విరాళాన్ని కేటీఆర్‌కు అందజేశారు. ఆ తర్వాత కేటీఆర్ మీడియాతో మా ట్లాడుతూ.. లగచర్ల ఆడబిడ్డలపై లైంగిక వేధింపులు జరిగాయని ఆరోపించారు. మా నవ హక్కుల ఉల్లంఘన జరిగిందని ఎన్‌హెచ్‌ఆర్సీ నివేదిక చెప్పినందున రేవంత్‌రెడ్డికి బాధ్యత ఉంటే రాజీనామా చేసి క్షమాపణలు

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం, 23 ఏప్రిల్, 2025

## లక్ష మార్క్ దాటిన బంగారం ధర

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** అంతర్జాతీ య మార్కెట్లలో అనిశ్చితి కారణంగా బంగా రం ధరకు రెక్కలు వచ్చాయి. సాధారణ, మధ్యతరగతి ప్రజలకే కాదు సంపన్నులకు సైతం దడ పుట్టించేలా ధరలు ఎగ బాకుతున్నాయి. 24 క్యారెట్ల 10 గ్రాము ల బంగారం ధర మంగళవారం మధ్యాహ్నానికి దేశీయంగా రూ.లక్షకు చేరుకుని ఆల్ టైం రికార్డ్ సృష్టించింది. సోమవా రం ధరతో పోల్చుకుంటే మంగళవారం మరో రూ. 2వేలు పెరిగింది. సాయం త్రం 24క్యారెట్ల 10 గ్రాముల బంగారానికి రూ. 1,01,800గా ఉంది. నోయిడా, గురుగ్రామ్, ముంబై, చెన్నై, బెంగళూరు, కోల్‌కతా, ఢిల్లీలలో కూడా ధరలు లక్ష దాటాయి. ముమ్ముందు బంగారం ధర లు మరింత పెరుగుతాయని వాణిజ్య నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా చైనా మధ్య ప్రతీకార వాణిజ్య, సుంకాల అంతర్జాయ మార్కెట్లను ప్రభావితం చేస్తున్నది. దీనిలో భాగంగానే గోల్డ్ మార్కెట్ కూడా ప్రభావిత మవుతున్నది.

# బాలికలే టాప్

**ఇంటర్ ఫలితాలను విడుదల చేసిన డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క**

**ఫస్టియర్‌లో 73.8%, సెకండియర్‌లో 77.73% ఉత్తీర్ణత**


**గతేడాది కంటే ఈసారి పెరిగిన ఉత్తీర్ణత శాతం**

**ఫస్టియర్‌లో మేడ్చల్ జిల్లా, సెకండియర్‌లో ములుగు జిల్లా టాప్**

**మే 22 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు**

**ఈనెల 30 వరకు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు గడువు**

**విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ సీఎం రేవంత్‌రెడ్డి ట్వీట్**



**హైదరాబాద్, ఏప్రిల్ 22:** ఇంటర్ ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. ఫస్టియర్, సెకండియర్‌లోనూ వారే హవా కొనసాగించారు. ఫస్టియర్‌లో బాలికలు 73.8శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలురు 59.74శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో బాలికలు 77.73శాతం, బాలురు 64.60శాతం ఉత్తీర్ణత సాధించారు. గతేడాది కంటే ఈసారి ఇంటర్ ఫలితాల ఉత్తీర్ణతా శాతం పెరిగింది. ఈసారి 66.89 శాతం కాగా, గతేడాదిలో 61.06 శాతం (వార్షిక, సప్లిమెంటరీ కలిపి)గా నమోదైంది. సెకండియర్‌లో ఈ ఏడాది 71.37 శాతం కాగా, గతేడాది 69.46 శాతం (వార్షిక, సప్లిమెంటరీ కలిపి) ఉత్తీర్ణత సాధించారు. ఇక ఫస్టియర్ జనరల్‌లో 2,93,852 (66.89 శాతం) మంది, వొకేషనల్‌లో 28,339 (57.68 శాతం) మంది పాసవగా, మొత్తం కలిపి 3,22,191 (65.96 శాతం) మంది పాసయ్యారు. సెకండియర్‌లో రెగ్యులర్ విద్యార్థులు 2,85,435 (71.37 శాతం) మంది, ప్రైవేట్ విద్యార్థులు 17,358 మంది, వొకేషనల్ కలిపి మొత్తంగా 3,33,908 (65.65 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ పరీక్షా ఫలితాలను నాంపల్లి లోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో మంగళవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తోపాటు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, స్పెషల్ సెక్రటరీ హరిత, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణఆదిత్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జయప్రదాబాయితో కలిసి విడుదల చేశారు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. జనరల్, వొకేషనల్ కలిపి మొత్తంగా 9,97,012 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా.. 6,56,099 (65.81 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఉత్తీర్ణులైన వారికి అభినందనలు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్‌కి విద్యాశాఖ నిరంతరం కృషి చేస్తుందని ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా జపాన్ పర్యటనలో ఉండి... తన ద్వారా ఈ సందేశాన్ని విద్యార్థులు, పేరెంట్స్‌కు తెలపామన్నారని చెప్పారు. విద్యార్థులందరికీ సీఎం రేవంత్‌రెడ్డి తరపున అభినందనలు తెలిపారు. విద్యార్థులందరికీ దగ్గరుండి బోధిం చిన అధ్యాపకులకు, పారదర్శకంగా ఫలితాలు ప్రకటించిన ఇంటర్ బోర్డుకు అభినం దనలు చెప్పారు.

**చిట్టచివరి స్థానంలో మహబూబాబాద్, కామారెడ్డి..**

ఫస్టియర్ ఫలితాల్లో 77.21 శాతంతో మేడ్చల్ జి ల్లా టాప్‌లో నిలవగా, సెకం డియర్‌లో ములుగు 81.06 శాతం అగ్రస్థానంలో నిలిచింది. ఫస్టియర్‌లో ద్వితీయ స్థానంలో రంగారెడ్డి (76.36 శాతం), మూడో స్థానంలో కుమ్రంభీం ఆసిఫాబాద్ (70.52 శాతం) నిలవగా, సె కండియర్‌లో ద్వితీయ స్థా నంలో కుమ్రంభీం ఆసిఫాబాద్ (80.24 శాతం), మూ డో స్థానంలో మేడ్చల్ (77. 91శాతం) నిలిచాయి. ఫస్టియర్ ఫలితాల్లో చిట్టచివరి స్థానంలో 48.43 శాతంతో మహబూబాబాద్, సెకండియర్‌లో కామారెడ్డి (56.38 శాతం) నిలిచాయి. ఇదిలా ఉంటే సెకండియర్‌లో ఎంపీ సీలో 997 హయ్యస్ట్ మార్కులుగా నమోదైనట్లు సమాచారం.

**గురుకుల కాలేజీల్లో మెరుగైన ఫలితాలు..**

ప్రైవేట్ కాలేజీల కంటే కూడా గురుకుల కాలేజీల్లో ఉత్తమ ఫలితాలు నమోదయ్యా యి. ప్రైవేట్‌లో ఫస్టియర్-69.8 శాతంకాగా, సెకండియర్ 65.83 శాతం నమోదైతే, 92.9 శాతంతో టీఎస్ఆర్జేసీ మొదటి స్థానంలో నిలిచాయి. సోషల్ వెల్ఫేర్ కాలేజీలు ఫస్టియర్-77.66 శాతం, సెకండియర్‌లో 84.38 శాతం నమోదయ్యాయి. ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో ప్రైవేట్ ఎయిడెడ్ కాలేజీలు 46.16 శాతంతో చివరి స్థానంలో నిలిచాయి. 53.44 శాతంతో ఆతర్వాతి స్థానంలో ప్రభుత్వ కాలేజీలు వెనుకంజలో ఉన్నాయి. అయితే గతేడాది కంటే ఈసారి ప్రభుత్వ కాలేజీల్లో ఉత్తీర్ణత శాతం కాస్త పెరిగిందని అధికారులు తెలిపారు.

**మే 22 నుంచి సప్లిమెంటరీ ఫలితాలు..**

వచ్చే నెల 22 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలను నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించామని, సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలను విజయవంతంగా నిర్వహించి ఫలితాలను ప్రకటించామన్నారు. ఫలితాలను ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 3 నుంచి 6 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. సప్లిమెంటరీ ఫీజు చెల్లించేందుకు విద్యార్థులు ఈనెల 23 నుంచి 30 వరకు ఫీజు చెల్లించాలని కోరారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు వారం రోజుల గడువిచ్చినట్లు చెప్పారు. రీ కౌంటింగ్‌కు పేపర్‌కు రూ.100చొప్పున, రీవెరిఫికేషన్‌కు పేపర్‌కు రూ.600 చొప్పున ఫీ జును చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

**అరగంట ఆలస్యంగా ఫలితాలు విడుదల..**

ఇంటర్ బోర్డు మంగళవారం మధ్యా హ్నం 12 గంటలకు ఫలితాలను ప్రకటిస్తామని తొలుత ప్రకటించిన విషయం తెలిసిం దే. అయితే చెప్పిన సమయానికి 30 నిమిషాలు ఆలస్యంగా ప్రకటించారు. 12 గంట లకే ప్రకటిస్తారని తెలపడంతో విద్యార్థులు, పేరెంట్స్ అంతా ఫలితాల కోసం ఎదురుచూశారు.

# ముష్కర దాడి

(మొదటి పేజీ తరువాయి)

పర్యాటకులే లక్ష్యంగా కాల్పులు జరిపి 26 మంది అమాయకులను పొట్టన పెట్టుకున్నారు. ముష్కరుల దాడుల్లో 26 మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు గాయపడ్డారు. మృతుల వివరాలను ఇంకా అధికారికంగా ధ్రువీకరించలేదు. మినీ స్విట్జర్లాండ్‌గా పిలవబడుతున్న అనంతనాగ్ జిల్లాలోని పహల్గాం ప్రాంతంలో కాల్పులు జరిపి నరమేధం సృష్టించారు. బైసరన్ లోయ ప్రాంతంలో పర్యాటకులు ట్రెక్కింగ్ చేస్తుండగా.. ఒక్కసారి ఉగ్రవాదులు విరుచుకుపడ్డారు. ఈ ప్రాంతానికికాలి నడకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకోవాలి. దీంతో పర్యాటకులు ఎటూ పారిపోలేక ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి తమ పనే అని 'ద రెసిస్టన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్) ప్రకటించింది. మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో ఈ దాడి జరిగింది. సైనికుల తరహా దుస్తుల్లో వచ్చిన టెర్రరిస్టుల గ్రూప్ పర్యాటకులపై అత్యంత సమీపం నుంచి విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. రక్తమో డిన బైసరన్ లోయ పహల్గాం హిల్ స్టేషన్‌కు 5 కిలోమీటర్ల దూరంలో ఉంది. దాడి జరిగిన వెంటనే భద్రతా దళాలు ఆ ప్రాం తాన్ని జల్లెడ పట్టాయి. సౌదీ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ దాడి విషయం తెలుసుకుని హెూం మంత్రి అమిత్‌షాకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. వెంటనే కశ్మీర్‌కు వెళ్లాలని షాకు సూచించారు. దీంతో అమిత్ షా హుటాహుటిన జమ్మూకు వెళ్లి.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. అనేక మంది ఉగ్రదాడిని ఖండిస్తూ.. బాధితులకు బాసటగా నిలిచారు. ఈ దాడి చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా హెచ్చరించారు. ఈ దాడి విష యం తెలిసి ప్రధాని హుటాహుటిన తన సౌదీ పర్యటనను రద్దు చేసుకుని బయల్దేరా రు. నేడు ప్రధాని మోదీ అధ్యక్షతన క్యాబినెట్ సెక్యూరిటీ కమిటీ భేటీ జరగనుంది. ఉగ్రవాదుల అరాచకాలు ఒక్కొక్కటిగా తెలుస్తున్నాయి. కేవలం హిందువులను మాత్రమే లక్ష్యంగా చేసుకుని కాల్పులకు తెగబడ్డారని బాధితులు తెలిపారు. హిందువుల కారణంగా తమ మతం ప్రమాదంలో ఉందని ఉగ్రవాదులు పేర్కొన్నట్టు బాధితులు తెలిపారు. 'నా భర్తను చంపారు.. నన్నూ చంపే యండి. అని ఓ బాధితురాలు ఉగ్రవాదితో అనగా నేను నిన్ను చంపను వెళ్లి.. మీ మోదీ కి చెప్పుకో పో' అని అన్నట్టు ఆ బాధితురాలు వాపోయారు. ఉగ్రదాడుల తర్వాత స్థానికులు సహాయం చేసినట్టు బాధితులు పేర్కొన్నారు. 2024 మే తర్వాత జమ్మూలో పర్యాటకుల మీద ఉగ్రదాడులు జరగలేదు. హైదరాబాద్‌లో ఉంటున్న



మనీశ్ రంజన్ అనే వ్యక్తి కూడా ఈ ఉగ్రదాడిలో మరణించారు. మనీశ్ ఇంటెలిజెన్స్ బ్యూరోలో సెక్షన్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. మూడు రోజుల కిందటే కుటుంబంతో కలిసి వెళ్లిన మనీశ్ ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో మరణించారు.

**ఆరా తీసిన ప్రధాని మోదీ**

సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధా ని మోదీ జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిపై హెూం మంత్రి అమిత్‌షాకు ఫోన్ చేసి ఆరా తీశారు. అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, తక్షణమే ఘటనా స్థలానికి వెళ్లి పరి స్థితిని సమీక్షించాలని అమిత్‌షాకు సూచించారు. దాడి జరిగిన వెంటనే హెూం మంత్రి అమిత్‌షా ఉన్నతస్థాయి సమావేశం ఏర్పా టు చేశారు. ఈ సమావేశానికి హెూం సెక్రటరీ, ఇంటలిజెన్స్ బ్యూరో సీనియర్ అధి కారులు హాజరయ్యారు. జమ్మూకశ్మీర్ డీజీ పీ, అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు. ప్రధాని సూచనతో అమిత్‌షా అక్కడికి వెళ్లి.. క్షతగాత్రులను పరామర్శించారు.

# కలిసి పనిచేద్దాం!

(మొదటి పేజీ తరువాయి)


చేయాలనే ప్రతిపాదనలను ప్రస్తావించారు. వీటితోపాటు విద్య, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు, హిరోషిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో తెలంగాణలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల మధ్య సంబంధాలు, పరిశోధనలకు సహకారం, తెలంగాణ సంస్కృతి, శాంతి, పర్యాటకం, పీస్ పార్క్, సాంస్కృతిక ప్రదర్శనలు, బౌద్ధ వారసత్వానికి సహకరించాలని కోరారు.

**హిరోషిమా ప్రీఫెక్చర్ సందర్శన..**

హిరోషిమా మాదిరిగానే ప్రజల ఆశలు, ఆకాంక్షలు, పోరాటానికి చిహ్నం తెలంగాణ రాష్ట్రమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. దూరదృష్టితో విజయం సాధించిన రాష్ట్రమని కొనియాడారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం జపాన్‌లోని హిరోషిమా ప్రీఫెక్చర్‌ను సందర్శించింది. హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ హాల్ సందర్శనకు వెళ్లిన బృందానికి అసెంబ్లీ స్పీకర్ తకాషి నకమోటో, వారి శాసనసభ్యుల బృందం ఘనంగా స్వాగతించింది. సీఎం వెంట ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, అధికారులు జయేశ్ రంజన్, వీ శేషాద్రి, అజిత్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి అసెంబ్లీని సందర్శించారు. శాసనసభ్యుల సమావేశాన్ని ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..శాంతి, స్థిరత్వం, సమృద్ధి వంటి విలువలను పంచుకుందామన్నారు.

**దేశానికి గేట్‌వేగా తెలంగాణ: మంత్రి శ్రీధర్‌బాబు**

ఇప్పటికే యాభైకి పైగా జపాన్ కంపెనీలు తెలంగాణలో అద్భుతంగా పనిచేస్తున్నాయని, మరిన్ని కంపెనీలను స్వాగతిస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. క్లీన్ ఎనర్జీ,



ఎలక్ట్రిక్ మొబిలిటీ, ప్రిసిసన్ మ్యానుఫాక్చరింగ్, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో గొప్ప అవకాశాలున్నాయన్నారు. తెలంగాణను సందర్శించి, రాష్ట్ర ప్రగతిని స్వయంగా చూడాలని హిరోషిమా ప్రభుత్వ అధికారులు, పారిశ్రామికవేత్తలను మంత్రి ఆహ్వానించారు. తెలంగాణ దేశానికి గేట్ వేగా.. ప్రపంచానికి విస్తరించే వేదికగా ఉంటుందని అన్నారు. అసెంబ్లీ సందర్శన తర్వాత తెలంగాణ ప్రతినిధి బృందం హిరోషిమా చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులతో సమావేశమైంది. అనంతరం, శాసనసభ్యుల బృందం రేవంత్‌రెడ్డి బృందాన్ని గాంధీ మెమోరియల్, హిరోషిమా పీస్ మెమోరియల్ పార్క్, అణుబాంబు డోమ్‌ల వద్దకు తీసుకెళ్లింది.

# ఆమెదే అగ్రస్థానం

(మొదటి పేజీ తరువాయి)

దాదాపు 35 మంది తెలుగు రాష్ట్రాల వారు ఉన్నారు. సివిల్స్ ఫలితాల్లో తెలుగు అభ్యర్థులు ఉత్తమ ర్యాంకులు కనబరిచారు. తెలుగు రాష్ట్రాల నుంచి ఇట్టబోయిన సాయిశివాని 11వ ర్యాంకు సాధించారు. రెండు రాష్ట్రాల నుంచి మెరుగైన ర్యాంకు సాయిశివానిదే. ఆమె తర్వాత బన్నా వెంకటేశ్ 15వ ర్యాంకు సాధించగా, అభిషేక్ శర్మకు 38వ ర్యాంకు, రావుల జయసింహారెడ్డికి 46వ ర్యాంకు, శ్రవణ్‌కుమార్‌రెడ్డికి 62, సాయిచైతన్యజాదవ్‌కు 68, ఎన్ చేతనరెడ్డికి 110వ ర్యాంకు, చెన్నంరెడ్డి శివగణేశ్‌రెడ్డికి 119వ ర్యాంకు వచ్చాయి. చల్లా పవన్ కల్యాణ్‌కు 146, ఎన్ శ్రీకాంత్‌రెడ్డికి 151, నెల్లూరు సాయితేజకు 154, కొలిపాక శ్రీకృష్ణసాయికు 190వ ర్యాంకు వచ్చింది. ఎం పవన్‌కుమార్‌రెడ్డి-375, జీ సూర్యతేజ-647, ఎస్ సాయిభార్గవ-798, తొగరు సూర్యతేజ- 799, రవడ సాయి మోహిని మానస-975 ర్యాంకులు సాధించారు. వీరితోపాటు మరికొంత మంది ర్యాంకులు సాధించారు.

**టాప్ ఒక్కరు కూడా లేరు..**

అయితే ఈసారి టాప్-10 జాబితాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు ఒక్కరు కూడా లేరు. వంద లోపు ర్యాంకుల్లో ఆరుగురే ఉన్నట్లు సమాచారం. కాగా కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో మొత్తం 1056 ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ సెంట్రల్ సర్వీసెస్ గ్రూప్-ఏ, బీ పోస్టుల భర్తీకి గత ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహిం చగా, అందులో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 20 నుంచి 29 వరకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. మెయిన్స్‌లో సత్తాచాటిన వారికి జనవరి 7 నుంచి ఏప్రిల్ 17 వరకు దశల వారీగా ఇంటర్వ్యూలు నిర్వహిం చి తాజాగా తుది ఫలితాలను ప్రకటించారు. మొత్తం 1,009 మందిని యూపీఎస్సీ ఎంపి క చేయగా జనరల్ క్యాటగిరిలో 335 మంది, ఈడబ్ల్యూఎస్ నుంచి 109 మంది, ఓబీసీ నుంచి 318 మంది, ఎస్సీ క్యాటగిరిలో 160 మంది, ఎస్టీ క్యాటగిరి నుంచి 87 మంది చొప్పున ఎంపికయ్యారు. అలాగే సివిల్ సర్వీసెస్ నిబంధనలను అనుసరించి 230 మందిని రిజర్వు జాబితాలో యూపీఎస్సీ ఉంచింది.

**2018 నుంచి ప్రిపరేషన్‌లోనే..**

యూపీఎస్సీ సివిల్స్ తుది ఫలితాల్లో ఫస్ట్ ర్యాంకు సాధించిన శక్తి దూబేది ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్. శక్తి దూబే తండ్రి దేవేం ద్ర కుమార్ దూబే పోలీసు దళంలో పనిచేస్తున్నారు. తల్లి గృహిణి. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన శక్తి దూబే పాఠశాల విద్య అనంతరం హయ్యర్ ఎడ్యుకేషన్ కోసం వారణాసికి మారారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో చేరారు. అనంతరం అలహాబాద్ యునివర్సిటీలో బయో కెమిస్ట్రీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 2018 నుంచి సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న శక్తి దూబే సివిల్స్ పరీక్షలో పొలిటికల్ సైన్స్, ఇంటర్నేషనల్ రిలేషన్స్‌ను ఐచ్ఛిక సబ్జెక్టుగా తీసుకున్నారు.

**ఓరుగల్లుతేజం సాయిశివాని**

అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సివిల్స్ ఫలితాల్లో ఓరుగల్లు తేజం సాయిశివాని మెరి శారు. జాతీయస్థాయిలో 11వ ర్యాంకు సాధించి ఓరుగల్లు పేరును జాతీయస్థాయి లో నిలిపారు. వరంగల్ నగరానికి చెందిన ఇట్టబోయిన రాజకుమార్, రజిత దంపతుల కుమార్తె సాయిశివాని చిన్నతనం నుంచి చదువులో ప్రతిభ చూపారు. కుమార్తెకు చదువుపై ఉన్న మమకారాన్ని పెంపొందించే విధంగా తల్లిదండ్రుల ప్రోత్సాహం లభించడంతో సివిల్స్ వరకు ఎక్కడ కూడా వెనక్కి తిరిగి చూడకుండా చదువుల్లో రాణించారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన సాయిశివాని పట్టుదలతో చదివి సివిల్స్ లో జాతీయస్థాయిలో ర్యాంక్ సాధించడంపై వరంగల్ జిల్లావ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. తండ్రి రాజ్‌కుమార్ మెడికల్ రిప్రజెంటివ్‌గా పనిచేస్తూ తన ముగ్గురు పిల్లల్ని విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి ఎంతో కష్టపడ్డారు. సాయిశివాని ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 21వ ర్యాంకు సాధించి డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. తాజాగా సివిల్స్ లో జాతీయస్థాయి 11వ ర్యాంకు సాధించడంతో ఐఏఎస్ క్యాడర్ వస్తుండటంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సాయిశివాని ఆంధ్రప్రదేశ్‌లోని ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో ఇంజినీరింగ్ పూర్తి చేసి 2022 నుంచి సొంతంగా సివిల్స్ కు ప్రిపేర్ అయ్యారు. 2023లో నిర్వహించిన సివిల్స్ పరీక్షలకు హాజరు కాగా రెండోసారి ఏకంగా జాతీయస్థాయిలో ర్యాంకు సాధించి ఐఏఎస్ ఉద్యోగాన్ని అందిపుచ్చుకున్నారు.

**మెరిసిన సాయిచైతన్య నాయక్**

ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లాకు చెందిన హెడ్ కానిస్టేబుల్ కుమారుడు సివిల్స్‌లో సత్తా చాటారు. తలమడుగు మండలం పల్సితండాకు చెందిన జాదవ్ సాయి చైతన్య నాయక్ సివిల్స్ ఫలితాల్లో 68వ ర్యాంకు సాధించారు. ఆయన తండ్రి గోవింద్‌రావు ఉట్నూర్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. సాయి చైతన్య నాయక్ మెరుగైన ర్యాంకు సాధించడంతో జిల్లావాసులు అభినందనలు తెలిపారు.

## అతిచేయొద్దు

(మొదటి పేజీ తరువాయి)

కోరేవారని అన్నారు. అది లేదు కను కనే ఇంకా సీఎంగా కొనసాగుతున్నారని విమర్శిం చారు. వరంగల్ సభ కోసం లగచర్ల బాధి తులు విరాళం ఇవ్వడం సంతోషం కలిగిం చిందన్నారు. గిరిజన రైతుల పట్ల అమా నుషంగా వ్యవహరించారని, హీర్యానాయక్ గుండెనొప్పి ఉన్నా బేడీలు వేసి ఆస్ప త్రికి తీసుకుపోయిన నీచప్రభుత్వమన్నారు. మానవ మృగల్లాగా కొందరు పోలీసులు ప్రవర్తించారని ఆరోపించారు. ప్రశ్నించిన తమ పార్టీ నేత నరేందర్‌ను నెలరోజులకు పైగా అక్రమంగా జైల్లో పెట్టారని మండిపడ్డా రు. ఈ ప్రభుత్వంలో లాకప్పుల్లోని సీసీటీవీ లు పనిచేయడం లేదన్నారు. హైకోర్టులో స్టే ఉన్నా లగచర్లలో ప్రబుత్వం తన ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లుగా తమకు సమాచారం ఉందని కేటీఆర్ చెప్పారు. ఈ ఘటనలన్నింటికీ సీఎంగా, హెూంమంత్రిగా, స్థానిక ఎమ్మెల్యేగా రేవంత్‌రెడ్డి బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో పర్యటించి, వివరాలు సేకరించి మానవత్వం మిగిలే ఉందని భావించేలా ఎన్‌హెచ్ఆర్సీ నివేదిక ఉందన్నారు.

**రజతోత్సవ సభకు భారీగా విరాళాలు**

వరంగల్‌లో ఈనెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ నేత లు విరాళాలు భారీగా ఇస్తున్నారు. పార్టీ సభ కు తాము స్వచ్ఛందంగా విరాళాలు ఇస్తున్న ట్లు నేతలు చెప్తున్నారు. మంగళవారం హైదరా బాద్‌లోని నందినగర్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసిన మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు రూ.6 లక్షల విరాళం అందజేశారు. వన్‌సాఫ్ట్ సిస్టమ్స్ అధినేత సుభాష్ లక్ష రూపాయల విరాళం అందజేసినట్లు పార్టీ నేతలు చెప్పా రు. సామాన్య కార్యకర్తల నుంచి పార్టీ సీనియర్ నేతలు, పార్టీ అభిమానులు భారీగా విరాళాలు ఇస్తున్నారని పేర్కొన్నారు. ఈసం దర్భంగా వరంగల్ సభ పోస్టర్‌ను కేటీఆర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేకానందగౌడ్,మల్కాజ్‌గిరి లోక్‌సభ ఇన్‌చార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## సైబర్ చెర నుంచి నలుగురికి విముక్తి

**బర్మాలో బందీలుగా తెలుగు యువత**

**బండి సంజయ్ చొరవతో స్వదేశానికి**

**హైదరాబాద్, ఏప్రిల్ 22:** మంచి ఉద్యోగం వస్తుందని బ్రోకర్ల మాటలు నమ్మి మయన్మార్ వెళ్లి.. అక్కడ బలవంతంగా సైబర్ క్రైమ్‌లు చేస్తూ చిక్కుపోయిన నలుగురు తెలుగు యువత కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో స్వరాష్ట్రాలకు చేరుకున్నారు. వీరిలో ముగ్గురు తెలంగాణ వారు కాగా, ఒకరు ఏపీ వ్యక్తి. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు బండి సంజయ్ ప్రత్యేక చొరవ తీసుకుని వీరిని స్వదేశానికి రప్పించారు. బ్యాంకాక్‌లో మంచి జాబ్ ఉందని, ప్రతి నెలా రూ.లక్షల జీతం వస్తుందని బ్రోకర్ ఆశ చూపడంతో బాధితులు మోసపోయారు. ఇదే విషయమై రంగారెడ్డి జిల్లా కోహెడకు చెందిన రాకేశ్‌రెడ్డి మాట్లాడారు. "మా ప్రాంతంలో ఉండే యశ్‌నాథ్‌గౌడ్ బ్యాంకాక్‌లో మంచి ఉద్యోగం ఉందని ఆశ చూపాడు. జగిత్యాలలోని బ్రోకర్ల ఏజెంట్(టీం లీడర్) వంశీ కృష్ణ వద్దకు తీసుకువెళ్లాడు. వంశీకృష్ణ నన్ను ఇంటర్వ్యూ చేశాడు. బ్యాంకాక్‌కు 200 కి.మీ దూరంలో జాబ్ అని చెప్పి తీసుకుపోయారు.

# ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా

**విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయని సెయింట్ ఆన్స్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి... నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలకు ఓపెనింగ్ పర్మిషన్స్ ఇస్తున్న విద్యాకాదికారులను సస్పెండ్ చేయాలి... డబ్బుంటేనే అడ్మిషన్ ఇస్తామన్న సెయింట్ ఆన్స్ తీరును ప్రశ్నించిన యువజన సంఘ నేతను దుర్భాషాలాడిన యాజమాన్య విధానాలు అప్రజాస్వామికం...ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి డిమాండ్...**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే ) ఏప్రిల్ 22:: విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయని సెయింట్ ఆన్స్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలకు ఓపెనింగ్ పర్మిషన్స్ ఇస్తున్న విద్యాకాదికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లోని సెయింట్ ఆన్స్ పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్‌లి లు మాట్లాడుతూ డబ్బుంటేనే అడ్మిషన్ ఇస్తామన్న సెయింట్ ఆన్స్ పాఠశాల తీరును ఏమిటని ప్రశ్నించిన యువజన సంఘ నేతను దుర్భాషాలాడిన యాజమాన్య విధానాలు అప్రజాస్వామికమని, ఒకవేళ విద్యాహక్కు చట్టంను సెయింట్ ఆన్స్ అమలు చేసినట్లయితే ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు రాయితీతో అడ్మిషన్లు పొందేవారు కదా అన్నారు. సదరు పాఠశాలలో తమ పిల్లలను చదివించాలనే కోరిక,ఆశ తీరేదిగా అన్నారు. కానీ, సెయింట్ ఆన్స్ పాఠశాల యాజమాన్యం మాత్రం ధనార్జనే ధ్యేయంగా డబ్బులకే ప్రాధాన్యత ఇచ్చిందని, విద్యార్థులకు రాయితీ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తే యువజన సంఘ ప్రతినిధులను పనికి మాలిన వ్యక్తులుగా అభివర్ణించి, అప్రజాస్వామికంగా చేసిన మాటలు సరికాదన్నారు. సదరు పాఠశాల మిషనరీ సంస్థ ద్వారా నిర్వహణ చేస్తే సేవా దృక్పథంతో ఎందుకు ఆలోచించలేదో యాజమాన్యం స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా సదరు సెయింట్ ఆన్స్ పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా ఇండస్ట్రియల్ జోన్ లో ఏర్పాటు చేశారని వారు ఆరోపించారు. నూతన పాఠశాలలకు మండల విద్యాశాఖ అనుమతులు ఇచ్చే క్రమంలో పూర్తి స్థాయి పర్యవేక్షణ చేసి, వాస్తవిక రిపోర్టును పై స్థాయి అధికారులకు ఇవ్వాలి, కానీ అవేమీ జరగకుండా కాసుల కక్కుర్తికి విద్యా శాఖ అధికారులు లొంగుతున్నారని, అందుకే యథేచ్ఛగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని ఆరోపించారు. సెయింట్ ఆన్స్ పాఠశాల చుట్టూ ఫైర్ ఇంజన్ తిరుగుతుందా అని వారు విద్యాశాఖ అధికారులను ప్రశ్నించారు. కొత్తగా ఒక పాఠశాలను ప్రారంభించాలంటే తనిఖీ ఫీజు, డిపాజిట్ తదితరాలకు బడి ప్రాంగణం విస్తీర్ణాన్ని బట్టి రూ. లక్ష నుంచి రూ. 2 లక్షల వరకు వివిధ ప్రభుత్వ శాఖలకు ఫీజు చెల్లించాలని, అగ్నిమాపక శాఖ ఎన్ఓసి, ట్రాఫిక్ పోలీసుల క్లియరెన్స్, శానిటరీ సర్టిఫికెట్, పాఠశాల భవనం పటిష్టత ధ్రువ పత్రాలు పొందాలన్నారు. ఒకసారి అనుమతి పొందితే.. పదేళ్ల వరకు గడువు ఉంటుంది. గుర్తింపులేని బడులకు విద్యా హక్కు చట్టం ప్రకారం రూ. లక్ష జరిమానా విధించవచ్చు.. కానీ మేడ్చల్ జిల్లాలో జరినామా విధించిన దాఖలాల్లేవు.. ఇప్పటికైనా మేడ్చల్ జిల్లాలో పూర్తి స్థాయిలో నిబంధనల కు విరుద్ధంగా ఓపెనింగ్ పర్మిషన్లు ఇస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నేతలు గిరి బాబు, శేఖర్, నదీమ్, సతీష్, అజీమ్, మురహరి, కీర్తన్, దీపిక్, మురళి తదితరులు పాల్గొన్నారు.




## పుడమి తల్లి కన్నతల్లి కంటే గొప్పది... కన్నతల్లి ఒకరిని పెంచుతుంది

### పుడమి తల్లి అన్ని జీవరాశులను పోషిస్తుంది.. కాబట్టి ఈ తల్లిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత.

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 22(వాయిస్ టుడే)బీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాజులరామారం డివిజన్ , చిత్తారమ్మ దేవి నగర్ లో ఉన్న శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు 75 ప్రపంచ భూమి దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో లిటిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ ఫౌండర్ మరియు ఛైర్మన్ శ్రీ సొంటి రెడ్డి పున్నారెడ్డి పాల్గొన్నారు.పుడమి తల్లి కన్నతల్లి కంటే గొప్పదని, కాబట్టి ఇప్పుడు ఈ తల్లిని అనునిత్యం కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని చిన్నారులకు భూమి యొక్క విశిష్టతను గూర్చి వివరించారు. ఈ సంవత్సరం యొక్క థీమ్, మన శక్తి – మన గ్రహం అని విద్యార్థులకు బోధించారు. భూమిని కాపాడుకుంటే భూమి మనల్ని కాపాడుతుందని విద్యార్థులకు విశదీకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ శ్రీమతి చైతన్య పున్నారెడ్డి , ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు చిన్నారులు పాల్గొన్నారు.



## మంత్రివర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 22(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ప్రగతి నగర్ ప్రజల విన్నపం మేరకు అంబర్ చెరువు కలుషితం కాకుండా నూతన డ్రైనేజ్ పైప్ లైన్ ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రివర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిసి వినతిపత్రంఅందజేశారు..అనంతరం మంత్రివర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి వినతిపత్రాన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ప్రగతి నగర్ మాజీ కార్పొరేటర్ ఇంద్రాజిత్ రెడ్డి, నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

## పీపుల్స్ న్యూస్ ఆధ్వర్యంలో పిట్ల శంకర్ కు సన్మానం

### శుభాకాంక్షలు తెలియజేసిన పీపుల్స్ న్యూస్ అధినేత



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 22(వాయిస్ టుడే): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడుగా పిట్ల శంకర్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా పీపుల్స్ న్యూస్ తెలుగు దినపత్రిక ఎడిటర్, మేనేజింగ్ డైరెక్టర్ కే శ్రావణ్ కుమార్ గాజులరామారంలోని పత్రిక కార్యాలయంలో కుత్బుల్లాపూర్ (టి డబ్ల్యూ జె ఎఫ్) కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు పిట్ల శంకర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇవ్వాల్సినటువంటి బెనిఫిట్స్ పై ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఇదిలా ఉండగా అధ్యక్షుడు పిట్లా శంకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర అధ్యక్షుడు దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు.

## గీతం అధ్యాపకుడు మరియదాసు మత్తేకు పీహెచ్డీ




వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న డాక్టర్ మరియదాసు మత్తే ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్ డీ) పట్టాను పొందారు. కాకినాడలోని జేఎన్ టీయూ విశ్వవిద్యాలయం దీనిని ప్రదానం చేసింది. 'కన్వల్యూషనల్ న్యూరల్ నెట్ వర్క్ లను ఉపయోగించి ఈఈజీ సిగ్నల్ లలో ఆర్టిఫ్యాక్ట్ తొలగించే పద్ధతుల అమలు' అనే అంశంపై మరియదాసు పరిశోధన చేసి, సిద్ధాంత వ్యాసం సమర్పించారు. విజయవాడలోని వీ.ఆర్. సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.పద్మజ, జేఎన్ టీయూ కాకినాడ (అటానమస్) విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ ప్రొఫెసర్ డాక్టర్ బీ.టీ.కృష్ణల మార్గదర్శనంలో ఈ పరిశోధన జరిగింది.

ఎలక్ట్రోఎన్సెఫలోగ్రఫీ (ఈఈజీ) అనేది న్యూరోసైన్స్ లో ఒక ముఖ్యమైన సాధనం. ఇది మెదడు కార్యకలాపాలను నమోదు చేయడానికి, నాడీ సంబంధిత రుగ్మతలను నిర్ధారించడానికి, చికిత్స చేయడంతో సహాయ పడుతుంది. మరియదాసు పరిశోధన ఈఈజీ సిగ్నల్స్ నుంచి ఆర్టిఫ్యాక్ట్ ను స్వయంచాలకంగా తొలగించడానికి అత్యాధునిక లోతైన విధానాన్ని అందిస్తుంది. ఇది నాడీ సంబంధిత అంచనాల ఖచ్చితత్వాన్ని పెంచడానికి ఒక ముఖ్యమైన దశ. గీతం మ్యాట్ ల్యాబ్ లోని అత్యాధునిక పరికరాలను ఉపయోగించి మరియదాసు చేపట్టిన ఈ పరిశోధనాంశాలు నాలుగు ప్రసిద్ధ అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. మరియదాసు పీహెచ్.డీ. పట్టాను సాధించి, ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నందుకు గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ రంగానికి మరియదాసు చేసిన సేవలను ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నాచారం ప్రధాన రహదారిలో ఐ ఐ సి టి ఇన్స్టిట్యూట్.. ఐ ఐ సి టి క్వాటర్స్ రోడ్డును వెడల్పు చేయాలని కేంద్రమంత్రికి వినతి

### :- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- నాచారం ప్రధాన రహదారిలో ఐ ఐ సి టి ఇన్స్టిట్యూట్ ఐ ఐ సి టి క్వాటర్స్ వద్ద ఉన్న రోడ్డును వెడల్పు చేయాలని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ కి విన్నవించారు. ఈ సమస్యపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కేంద్రమంత్రికి చాలా వివరంగా తెలియజేశారు. ప్రధానంగా నాచారంలో పెద్ద పెద్ద స్కూల్లు అనేకం ఉండడం, ఇదే కాకుండా చర్లపల్లి కొత్త రైల్వే స్టేషన్ కు వెళ్లే దారి కూడా ఇదే కావడం వల్ల నిత్యం ఈ ప్రధాన రహదారిపై వేల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయన్నారు. ఇది కాకుండా ఎన్ ఎఫ్ సి ఈ సి ఐ ఎల్ కంపెనీలకు వెళ్లేవారు కూడా ఇదే దారి గుండా వెళుతుంటారన్నారు. ఇది కాకుండా ఐఓసీఎల్,బిపిసిఎల్ కంపెనీల అనేక పెట్రోల్ డీజిల్ ట్యాంకర్లు ఇదే దారి గుండా వెళుంటాయని తెలియజేయడం జరిగిందన్నారు. నాచారం నుండి హబ్సిగూడ వెళ్లే వారికి ఐ ఐ సి టి కాంపౌండ్ వాల్ ప్రారంభమయ్యే వరకు సునాయాసంగా వచ్చిన ఐ ఐ సి టి కాంపౌండ్ వాల్ నుండి హబ్సిగూడ వరకు వెళ్లడానికి కనీసం 15 నిమిషాలు పడుతుందని తెలియజేశారన్నారు. సమస్యను విన్న కేంద్రమంత్రి తప్పకుండా రోడ్డు వెడల్పుకు సహకరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్, ఐఐసిటి శ్రీనివాస్ రెడ్డి సి సి ఎం బి డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.



## చదువుల్లోనూ ఆటల్లోనూ శ్రీ చైతన్యదే అగ్రస్థానం

జూబ్లీహిల్స్ 22 ఏప్రిల్ (వాయిస్ టుడే): శ్రీ చైతన్య పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులను చదువులో ముందు వరుసలో నిలిచేలా కృషి చేస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థల యాజమాన్యం ఇదే వరుసలో విద్యార్థులను క్రీడల్లోనూ అగ్రస్థానంలో నిలుపుతూ శ్రీ చైతన్య విద్యా సంస్థకు కీర్తి ప్రతిష్టలు నలుదిక్కుల వ్యాప్తి చెందేలా పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం హర్షించదగ్గ విషయమని గణితము, సైన్స్ ఇతర సామాజిక శాస్త్రాలు విద్యార్థుల్లో వైజ్ఞానిక శక్తిని పెంపొందిస్తాయని క్రీడలు విద్యార్థుల దేహదారుఢ్యాన్ని పెంపొందించడమే కాకుండా మనసుకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీమతి సీమ బొప్పన గారు, శ్రీధర్ గారు అన్నారు.డి.ఎస్ .రావు మెమోరియల్ స్పోర్ట్స్ మీట్స్ సందర్భంగా రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఆటల పోటీల్లో అమీర్పేట్ -1 బ్రాంచ్ శ్రీ చైతన్య విద్యార్థులు బ్యాడ్మింటన్ డబుల్స్లో అగ్రస్థానంలో నిలిచారు.నెల రోజులుగా నిర్వహిస్తున్న బిఎస్ రావు మెమోరియల్ స్పోర్ట్స్ మీట్స్ లో అమీర్పేట్ -1 బ్రాంచ్ విద్యార్థులు సత్తా చాటారు. ఈ విజయాలకు ఏజీఎం ఎస్ఆర్కే సార్, అనిత మేడం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి సౌత్ సెంట్రల్ రైల్వే ఉమెన్స్ వాలీబాల్ కోచ్ షాజియా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రతిభ కనపరిచిన విద్యార్దులకు సోమవారం పాఠశాల నందు ప్రదాన ఉపాద్యాయరాలు ప్రశాంతి కిరణ్, డీన్ శ్రీకాంత్ గౌడ్, సి ఇంచార్జి కళ్యాణి, పి ఈ టి నరేష్ సర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యతులో ఇంకా గొప్ప కీర్తి కనపరుచాలి అని అందరం ఆసిద్ధాం!!




## లంచ్ బ్యాగ్స్ అందచేసిన రామకృష్ణ రెడ్డి...


రాజేంద్ర నగర్.. 22 ఏప్రిల్ (వాయిస్ టుడే) మణికొండ మండల పరిషత్ పాఠశాలలోని 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఖాజాగూడ ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల సహకారంతో 120 లంచ్ బాక్స్ బ్యాగ్స్, టోపీలు మరియు పెన్నులు అందచేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మణికొండ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి హాజరై విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరథ్ నాయక్., నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుదోళ్ల శ్రీరాములు , మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ కుమార్ గారు, లక్మి శ్రీ. నాయకులు శ్రవణ్ కుమార్ , విజయ్ రెడ్డి గారు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు




## చలో వరంగల్ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన కేటీఆర్

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 22(వాయిస్ టుడే) : ఈనెల 27న వరంగల్ లో జరగనున్న బి.ఆర్.ఎస్ పార్టీ 25 వార్షికోత్సవానికి అభిమానులు, కార్యకర్తలు భారీ ఎత్తున తల రావాలని కోరుతూ లి126 డివిజన్ కార్పొరేటర్ కొలుకులు జగన్ రూపొందించిన గోడ ప్రతులను మంగళవారం లిటిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాసంలో ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు , కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీవివేకానంద సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ. విజయ శేఖర్ గౌడ్. హేమలత సురేష్ రెడ్డి. మహమ్మద్ రఫీక్. మరియు డివిజన్ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పాల్గొనడం జరిగింది.

## రజతోత్సవ సభ కోసం మూడు నెలల వేతనం విరాళంగా ఇచ్చిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 22 (వాయిస్ టుడే): తన మూడు నెలల వేతనాన్ని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ అందజేసిన ఎమెల్సీ శంభీపూర్ రాజు ఈనెల 27వ తేదీన వరంగల్ లో జరగబోయే రజతోత్సవ సిల్వర్ జూబ్లీ బహిరంగ సభ, బీఆర్ఎస్ 25 ఏళ్ల పండుగ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడిగా, కేసీఆర్ అడుగుజాడల్లో నడిచిన సైనికుడిగా తన మూడు నెలల వేతనాన్ని (Rs..6,00,000/-) సంబంధించిన చెక్కును బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ అందజేసిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 23 ఏప్రిల్ 2025



## ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**–ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి**

**ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలి ..ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

మంగళ వారం డాక్టర్ ఏఎస్ రావు నగర్,డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలి అని ఆయన అన్నారు.27 న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల సందర్భంగా ఉప్పల్ వ్యాప్తంగా గులాబీ జెండా ఎగరేయాలి అని ఆయన కోరారు. రేవంత్ రెడ్డి పాలన పెయిల్ అయింది.. హైడ్రా పేరుతొ పేద ప్రజల జీవితాలు నాశనం చేసిండు, భూముల అమ్మకాల పేరుతో మూగ జీవాల గోస పోసుకున్నాడు. మూగ జీవాలు రేవంత్ రెడ్డిని క్షమించవు అని ఆయన అన్నారు.రుణమాఫీ చేస్తా అని సగం రుణమాఫీ చేసి చేతులు ఎత్తేసిండు అని ఆయన తెలిపారు.వానకాలం రైతుబందు ఎగొట్టిన డబ్బులు 13 వేల కోట్లు.. రుణమాఫీ చేసింది 14 వేల కోట్లు అంటే రైతుబందు ఎగొట్టి రుణ మాఫీ సగం చేసిండు అని ఆయన అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున రావాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు , మాజీ కార్పొరేటర్లు, మాజీ డివిజన్ అధ్యక్షులు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వాన్ని చాటుకున్న సీఐ నాగరాజు గౌడ్

**పోలీసు వాహనంలో ఆస్పత్రికి తీసుకెళ్లి మహిళ ప్రాణాలు కాపాడిన పోలీసులు**

ఎల్బీనగర్, వాయిస్ టుడే: విధులను ముగించుకొని ఇంటికి వెళ్తున్న హయత్ నగర్ ఇన్‌స్పెక్టర్ పల్స నాగరాజు గౌడ్ కు చీకటిలో తీవ్ర గాయాలకు గురై స్పృహ లేకుండా పడి ఉన్న మహిళను గమనించారు. తక్షణమే సదరు మహిళను ఇన్‌స్పెక్టర్ పల్స నాగరాజు గౌడ్ డ్రైవర్ రామకృష్ణతో కలిసి పోలీసు పెట్రోలింగ్ వాహనాన్ని అంబులెన్స్ గా మార్చి సమీపంలో ఉన్న ఆస్పత్రికి తరలించి మహిళ ప్రాణాలను కాపాడారు. ఇన్‌స్పెక్టర్ పల్స నాగరాజు గౌడ్ చూపిన మానవత్వానికి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పోలీసులను ప్రజలు అభినందించారు.



## శ్రీ చైతన్య 'విజయ ప్రభంజనం

కూకట్ పల్లిబీ ఏప్రిల్ 22(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని శ్రీ చైతన్య 'విజయ ప్రభంజనం, 41 సం౹౹ల సుదీర్ఘ అనుభవం కలిగి, ఎంతో మంది యువ శాస్త్ర వేత్తలను తయారు చేసి ఆసియా ఖండం లోనే నెంగా విరాజిల్లుతున్న శ్రీ చైతన్య ఏకైక విద్యా సంస్థ 'దేశ, రాష్ట్ర స్థాయిలలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ నేడు ప్రకటించిన JEE – మెయిన్స్ ఫలితాలలో జాతీయ స్థాయిలో 48,120, 143, 463,594,685 ర్యాంకులతో 1000 లోపు 6ఆల్ ఇండియా ర్యాంకులు.1496,1797,2157, 2858, 2897,3080, 3151,3344, 3395,3399,3605,3897,3991,4327,4464,4611,4632 ర్యాంకులతో 5000లోపు 23 ఆలిండియా ర్యాంకులు

సాదించి, (కేపీ – హైదరాబాద్) విద్యార్థి తల్లి దండ్రుల, ఆశలకు రూపం పోసి, వాటిని విజయం వైపు సాధింప చేయటానికి దోహద పడిన మా చిన్నారి విద్యార్థులకు, మా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి తమ జోన్ తరుపున అభినందనలు...బి

ఇప్పటివరకు 300 పైగా విద్యార్థులు JEE అడ్వాన్స్డ్ ఎగ్జామ్స్ కి క్వాలిఫై ఐనారు ఇంతటి అద్భుత విజయానికి కారకులైన మా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, శ్రమించిన అధ్యాపక, అధ్యాపకేతరలి సిబ్బందికి, సహకరించిన యాజమాన్యానికి, మరియు ఇలాంటి విద్యార్థులను అందించిన మార్కెటింగ్ సిబ్బందికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

## బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు భారీఎత్తున తరలిరావాలి

**ఉద్యమ నేత, సీనియర్ నాయకుడు జి. నర్సింహారెడ్డి పిలుపు**



కూకట్‌పల్లి, ఏప్రిల్ 22(వాయిస్ టుడే) ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు జి. నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం జరిగిన సమావేశంలో నరసింహారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అంగరంగవైభవంగా రజతోత్సవ సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని మండిపడ్డారు. కేసీఆర్‌ను చూడాలని, ఆయన మాటలను వినాలను ఈ నెల 27 కోసం ప్రజలంతా ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దితే.. కాం గ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో దిగజార్చిందని విమర్శించారు.

# చలో వరంగల్ రజోత్సవ సభను విజయవంతం చేద్దాము

## కార్యకర్తలకు పిలుపునిచ్చిన పటాన్చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పటాన్ చేరు నియోజకవర్గం రామచంద్రపురం 111 డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో రామచంద్రపురం 111 డివిజన్,112 డివిజన్ మరియు తెల్లాపూర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పఠాన్ చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, పఠాన్ చెరువు కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, జిన్నారం వెంకటేష్ గౌడ్ , సిజిఆర్ గోవర్ధన్ రెడ్డి, రామచంద్రాపురం మండల అధ్యక్షుడు పరమేష్ యాదవ్, కుమార్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు ఉమేష్వర్, రవీందర్ రెడ్డి, కొమురయ్య,బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సోమిరెడ్డి,ఐలాపూర్ మాణిక్ యాదవ్ విచ్చేసి చలో వరంగల్ రజతోత్సవ సభ వాల్ పోస్టర్ ను కార్యకర్తల సమక్షంలో విడుదల చేశారు,అనంతరం వారు మాట్లాడుతూ ఏప్రిల్ 27 బిఆర్ఎస్ రజాతోత్సవ సభను విజయవంతం చేయాలని నియోజకవర్గం బిఆర్ఎస్ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి హయాంలో నీళ్లు నిధులు నియామకాలు, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, వృద్ధుల పింఛన్లు, వితంతు పింఛన్లు, మహిళలకు స్కూటీలు, ఆడపిల్ల పెళ్లయితే తులం బంగారం, రైతుబంధు ఎలక్షన్ల సమయంలో ఇవన్నీ ప్రజలకు మాయమాటలు చెప్పి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరికీ మోసం చేశారు, 10 సంవత్సరంలలో మన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేసుకుంటూ మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తే బాగుండు అని ప్రజలు అనుకుంటున్నారు తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాళ్లు అధికారంలోకి వచ్చినాక తెలంగాణ ప్రజలకు ఏం తెచ్చారు అంటే హైడ్రా తెచ్చారు, పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారంటే ముఖ్య కారకులు ఈ ముఖ్య సమావేశానికి వచ్చిన కార్యకర్తలని గుర్తు చేసుకోవాలి, మూడుసార్లు ఎమ్మెల్యే గెలిచిన బిఆర్ఎస్ పార్టీని కాదని కాంగ్రెస్ కండువా కప్పుకున్న గూడెం మహిపాల్ రెడ్డి మళ్లీ బీఆర్ఎస్ పార్టీలోకి వస్తారని పుకార్లు వస్తున్నాయి బిఆర్ఎస్ కార్యకర్తలు ఎవరు అపోహలు నమ్మొద్దు అన్ని దారులు మూసి వేయడం జరిగింది కార్యకర్తలు ఎప్పుడు ఎలక్షన్లు వచ్చిన సైనికులు లాగా సిద్ధంగా ఉండాలని ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త కడప కడపకు తిరుగుతూ మన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులను గుర్తుచేయాలని అన్నారు,, బిఆర్ఎస్ కార్యకర్తలకు ఫోన్లు చేసి బెదిరిస్తున్నారని తెలిసింది, మా కార్యకర్తలకు కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావుల మద్దతు మనందరికీ ఉంటది ఎవరు భయపడాల్సిన అవసరం లేదని, 27న రజతోత్సవ సభను విజయవంతం చేసి బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం 111,112, డివిజన్లమండల నాయకులు,తెల్లాపూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు కార్యకర్తలు పలు గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు, కో ఆప్షన్ మెంబర్లు,మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత కుక్కల రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిటకురు నరేష్



కూకట్ పల్లి, ఏప్రిల్ 22(వాయిస్ టుడే) : కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుక్కల రాజు ముదిరాజ్ జన్మదినం వేడుకలు సూరారం కట్ట మైసమ్మ టెంపుల్ దగ్గర రంగ రంగ వైభవంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకుడు చిటకురు నరేష్ శుభాకాంక్షలు తెలుపుతూ రాబోయే రోజుల్లో అంచలంచలుగా రాజకీయాల్లో ఎదగాలని భగవంతుని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను నేత రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## 26న ఓయూ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు...

**పోస్టర్ను ఆవిష్కరించిన ఓయూ అధికారులు....**

సికింద్రాబాద్, ఏప్రిల్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవిర్భావ వేడుకలకు సిద్ధమవుతోంది. ఈ మేరకు ఈ నెల 26న జరగనున్న 108వ ఆవర్భావ దినోత్సవ పోస్టర్ ను రిజిస్ట్రార్, ఓఎస్డీ, ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్, డైరెక్టర్లతో కలిసి ఓయూ వైస్ చాన్సర్ ప్రొఫసర్ కుమార్ మంగళవరం ఆవిష్కరించారు. విద్యా, పరిశోధనా రంగాల్లో ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రపంచ వ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకుందని ఈ సందర్భగా ప్రొఫెసర్ కుమార్ అభిప్రాయపడ్డారు. చారిత్రక ఉస్మానియా విశ్వవిద్యాలయ 108 ఆవిర్భావ ఉత్సవాల్లో విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు, పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఠాగూర్ ఆడిటోరియంలో జరగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి పబ్లిక్ అఫైర్స్ సలహాదారు, ఓయూ పూర్వ విద్యార్థి కె. కేశవరావు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఓయూ పూర్వ విద్యార్థి, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఓయూ వ్యవస్థాపకుడు నిజాం మీర్ ఉస్మాన్ ఆలీ ఖాన్ మనవడు, నవాబ్ మిర్ నజఫ్ ఆలీ ఖాన్ లు గౌరవ అతిథులుగా పాల్గొంటారు. "విద్యాబోధన, అభ్యాసన ప్రక్రియలో నాణ్యత %-% ప్రభుత్వ విశ్వవిద్యాలయాల పాత్ర" అనే అంశంపై ఓయూ విశ్రాంత అధ్యాపకులు, ఎంఎల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ కీలకోపన్యాసం చేయనున్నారు. ఓయూలోని ఆయా కళాశాలల విద్యార్థులు మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం జరిగే ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా కవి అందెశ్రీ పాల్గొంటారు.




## సివిల్స్‌లో అత్యధిక ర్యాంకులు సాధించిన లా ఎక్సలెన్స్ ఐఏఎస్ అకాడమీ...

సికింద్రాబాద్, ఏప్రిల్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): అఖిల భారత సర్వీసులో నియామకాల కోసం యూపీఎస్సీ మంగళవారం విడుదల చేసిన సివిల్స్ పరీక్ష ఫలితాల్లో ఆర్టీసీ క్రాస్ రోడ్స్ అశోక్ నగర్ లోని లా ఎక్సెన్స్ ఐఏఎస్ అకాడమీ 77 కు పైగా ర్యాంకుల విజయాన్ని సాధించింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు విద్యార్థులు విజయం సాధించారు. దేశవ్యాప్తంగా 8వ ర్యాంకును లా ఎక్సలెన్స్ అకాడమీకి చెందిన రాజ్ కృష్ణ జా దక్కించుకున్నారు. యాటబోయిన సాయి శివాని (11), బన్న వెంకటేష్(15), అభిషేక్ శర్మ(38), సచిన్ బసవ రాజ్(41), అద్వీజ గుప్త (43), రావుల జయసింహ రెడ్డి (46), శ్రావణ్ కుమార్ రెడ్డి (62), సాయి చైతన్య జాదవ్(68), అభిషేక్ సింగ్(78), దేవిక ప్రియదర్శిని(95), ఆదిత్య ఆచార్య(96) లు వందలోపు ర్యాంకులు సాధించగా 65 మంది వరకు అభ్యర్థులు వేయి లోపు ర్యాంకులను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా అకాడమీ చైర్మన్ డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ ఈ విజయానికి విద్యార్థులు కృషి, ఫ్యాకల్టీ యొక్క మార్గనిర్దేశమే కారణమని, విద్యార్థులకు ఫ్యాకల్టీకి కృతజ్ఞతలు తెలియజేశారు. 77 పైగా ఉత్తమ ఫలితాలు సాధించి మా అకాడమీ ముందు స్థానంలో నిలిచినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ప్రణాళికాబద్ధంగా శిక్షణ, మెంటార్స్ మార్గదర్శకత్వంలో కఠోర శ్రమ వల్లనే అద్భుత ఫలితాలు వచ్చాయన్నారు. ఈ ఏడాది నుంచి వైజాగ్, హైదరాబాద్ నగరాల్లో మరో రెండు కొత్త క్యాంపస్ లను ఏర్పాటు చేయడంతో పాటు డిగ్రీతో కలిపి ఐఏఎస్ కోసం శిక్షణకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. అకాడమిక్ డైరెక్టర్ రామ్మోహన్ మాట్లాడుతూ మా అకాడమీ లో విద్యార్థులు విజయాల్లో వారు కష్టపడి పని చేసే మార్గాన్ని ప్రోత్సహిస్తున్నామని ఇదే తమ లక్ష్యాలను సాధించడంలో సహాయపడిందని అన్నారు. ఈ సందర్భంగా విజయం సాధించిన పలువురు అభ్యర్థులను సంస్థ చైర్మన్ డాక్టర్ రాంబాబు పాలడుగు అభినందించి సత్కరించారు. అకాడమిక్ డైరెక్టర్ రామ్ మోహన్ సహ పలువురు అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోనే చెరువులు, కుంటలను అభివృద్ధి చేసిన ఘనత మాదే..

## కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి: ఏప్రిల్ 22(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చెరువుల అభివృద్ధే ధ్యేయంగా పనిచేసే కొన్ని చెరువులను అభివృద్ధి చేశమని కూకట్ పల్లి నియోజకవర్గంలో మిగిలిన చెరువులను అభివృద్ధి చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ లు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నియోజకవర్గంలో ఉన్నటువంటి 9 చెరువులు రెండు కుంటలు కాజ కుంట, హౌసింగ్ బోర్డు సంబంధించిన కుంటలను అభివృద్ధి చేయాలని అందులో ఐడీఎల్ చెరువు, బోయిన చెరువును, ములకత్వ చెరువు నల్ల చెరువులో కొంత భాగం సుందరీకరణం చేశామని వాటిపై కోర్టులో కేసులు ఉండటం వలన పూర్తిగా అభివృద్ధి జరగలేదని దానిపై కమిషనర్ న్యాయస్థానం ద్వారా వివరాలను సేకరించి నియోజకవర్గంలో మిగిలిన చెరువులను సుందరీకరణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. చెరువు పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి భూయజమానులు కావచ్చు మరియు కొనుగోలు చేసిన వారు కావచ్చు ఎవరైనా వారికి టీడీపీ నుంచి అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. భూ యజమానులకు టిడిఆర్ ఇచ్చే సమయంలో వారి దగ్గర కొనుగోలుదారులు ఎవరో అమ్మిన వారెవరో నిజ నిజాలు తెలుసుకొని వారికి టిడిఆర్ ఇచ్చే విధంగా ప్రయత్నం చేయాలని చెరువులను అభివృద్ధి చేసే సమయంలో నల్లచెరువు ఐడియల్ చెరువు లాంటి వాటికి నాల డైవర్షన్ ఏర్పాటు చేసి అభివృద్ధి పనులు ఆలస్యం జరుగకుండా పనులు చేపట్టాలని ఎమ్మెల్యే హైడ్రా కమిషనర్ రంగనాథుని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలో చెరువుల అభివృద్ధి చేసే సమయంలో పార్టీలకు అతీతంగా ఎవరైనా కబ్జాలకు పాల్పడినా వారిపైన చర్యలు తీసుకోవాలి తప్ప అభివృద్ధిలో మాత్రం ఎక్కడ జాప్యం జరగకుండా పనులు చేయాలన్నారు. వినతి పత్రాన్ని స్వీకరించిన అనంతరం హైడ్రా కమిషనర్ సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి భూ యజమానులకు కొనుగోలుదారుల వివరాలను సేకరించి టిడిఆర్ ఇప్పించి అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. అదేవిధంగా అమృత నగర్ తాండవాసులు వర్షాలు వస్తే మునిగిపోయి డ్రైనేజ్ నీరు ఇండ్లలోకి వచ్చే ప్రాంతంలో ఉన్నటువంటి తాండావాసులకు ఇప్పటికే 70 మంది కుటుంబాలకు గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇప్పించమని పెండింగ్ లో ఉన్నటువంటి 60 మంది నిరుపేదలకు కైతలాపూర్ లోని డబల్ బెడ్ రూములు ఇప్పించి నిరుపేదల కుటుంబాల ఆరోగ్యలను కాపాడే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కోరారు.

# తాసిల్దార్, రెవెన్యూ కోర్టుల్లోనే ప్రాథమిక పరిష్కారాలు జరిగేట్లు నియమాలు సవరించాలి

**అఖిల భారత కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షులు మల్లారెడ్డి...**

**వివిధ శాఖల కింద ఉన్న భూములను రెవెన్యూ శాఖ లోకి మార్చి సమస్యలను పరిష్కరించాలి...**

**తెలంగాణ రైతు సంఘం...**



సికింద్రాబాద్, ఏప్రిల్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి):ల తాసిల్దార్, రెవెన్యూ కోర్టుల్లోనే భూభారతి ప్రాథమిక సమస్యలకు పరిష్కారాలు జరిగేట్లు చట్టం లోనీ నియమాలను సవరణ చేయాలని అఖిల భారత కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షులు మల్లారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భూ భారతి చట్టం భూ సమస్యలను పరిష్కరిస్తుందా అనే అంశంపై తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జంగారెడ్డి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రైతు సంఘం సీనియర్ నాయకులు, అఖిలభారత కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, బొంతల చంద్రారెడ్డి, రిటైర్డ్ డైరెక్టర్ ఆఫ్ సర్వేయర్ సుబ్బారావు, మూడ్ శోభన్, టీ సాగర్, వెంకట రాములు హాజరై మాట్లాడారు. వివిధ శాఖల కింద ఉన్న భూములను రెవెన్యూ శాఖ లోకి మార్చి సమస్యలను పరిష్కరించాలన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి చట్టంలోనీ లోపాలతో 13 లక్షల మంది కోర్టుల చుట్టూ తిరిగారని, హరీష్ రావు నాయకత్వాన వేసిన క్యాబినెట్ కమిటీ లోపాలను అంగీకరించిందని, ధరణి చట్టాన్ని బంగాళాఖాతం లో తొక్కి భూ భారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చి భూ సమస్యలను పరిష్కరిస్తామని, ఆలస్యంగా నైనా భూ భారతి చట్టాన్ని అమలు చేయడం సంతోషమని, కానీ భూ భారతిలో అనేక సమస్యలు ఉన్నాయని, ధరణిలో ని కొన్ని సమస్యలను మాత్రమే భూ భారతి లో మార్పులు చేశారని అన్నారు. సాదా బైనామా లు, పట్టాలు, కౌలుదారుల నమోదు ఎడల వైఖరి మ్యూటేషన్ మార్పులు సందర్భంగా ఒకే అంశాలుగా ఉన్నాయన్నారు. సాదా బైనమా లకు సంబంధించి 12 సంవత్సరాల పైగా స్వాధీనంలో ఉన్నట్లు రుజువు చేస్తూ, చిన్న సన్నకారు రైతులుకు దరఖాస్తు చేసుకున్న వారు మాత్రమే ఆర్ ఓ ఆర్ చట్టం మార్చడానికి అర్హులవుతారని, అందువల్ల రాష్ట్రంలోని పట్టాల కొరకు సాధ బై నామాల, పట్టాల కొరకు దరఖాస్తు చేసుకున్నవారు 9.6 లక్షల మంది లో 70 శాతం మంది అనర్హులవుతారని అన్నారు. భూ క్రయ విక్రయాల సందర్భంలో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి గతంలో లాగే స్లాట్ బుక్ చేయాలని ఒకసారి స్లాట్ రిజిస్ట్రీ కాకపోతే రెండోసారి బుక్ చేసినప్పుడు 500 రూపాయలు మూడోసారి చేస్తే 1000 రూపాయలు స్లాట్ ఫీజు చెల్లించాలని అధికారుల లోపల వల్ల రిజిస్ట్రీ కాకపోయినా రైతులు ఫీజులు ఎందుకు చెల్లించాలని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రెవెన్యూ రికార్డులు సవరణలకు గాను ఒక్కొక్కరి వద్ద1650 రూపాయల చొప్పున 4.5 లక్షల మంది వద్ద మీసేవ కాంద్రాల ద్వారా వసూలు చేశారని, అయినా రెవెన్యూ రికార్డులు సవరణ చేయలేదని, ప్రస్తుతం ప్రతి దరఖాస్తు దారుడు వెయ్యి రూపాయలు చెల్లించాలని భూ భారతిలో రూలు తెచ్చారన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ కోర్టులను తాసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ లు పునరుద్ధరిస్తారని చెబుతూనే బాధ్యతలు అన్నీ కలెక్టర్ పైన పెట్టారన్నారు. దీనివల్ల అందరూ కలెక్టర్ దగ్గరికి వెళ్లడం సాధ్యం కాదన్నారు. అసైన్డ్ భూమి పేరు సవరణకు ఇళ్లస్థలాల పట్టాలకు కలెక్టర్ మాత్రమే సవరణ చేసే అధికారం రూల్స్ లో పొందుపరిచారన్నారు. గ్రామాల్లో వ్యవసాయ భూములు వ్యవసాయేతర భూములు ఆబాది (గ్రామకంఠం) భూముల రికార్డులు విడివిడిగా రాయాలని ఆదేశించడం సరైనదైనా, సరిపడా గ్రామాల్లో రెవెన్యూ అధికారులను నిర్ణయం జరగలేదని అన్నారు. భూధార్ కార్డులను ఇవ్వడానికి సర్వే నిర్వహిస్తామని ప్రస్తుతం తాత్కాలిక బోధర్ కార్డులు తర్వాత శాశ్వత భూ ఆధార్ కార్డులు ఇస్తామని చెప్పారన్నారు. దీని ప్రకారం భూములు డిజిటల్ సర్వే చేయాలని శాశ్వత సిబ్బంది తగినంతగా లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. లైసెన్స్ సర్వేయర్ ల ద్వారా పరిష్కారం కాదన్నారు, అత్యంత తీవ్రమైన, పరిష్కారం కానీ కేసులు సివిల్ కోర్టు కు పంపించాలని సూచించారు, అలాగే తప్పు చేసిన అధికారులపై కేసులు పెట్టరాదు అని చెబుతూనే తప్పుడు రికార్డులు రాసిన వారిపై కేసులు పెట్టాలని ఆ కేసులను భారతీయ సాక్షా ఆదినియం ప్రకారం శిక్షించాలన్నారు. గతం నుండి సమస్యల పరిష్కారానికి రైతాంగ పోరాటాలు ఆందోళన జరుపుతున్న నేటి ప్రభుత్వం కూడా పాక్షికంగానే పరిష్కరించిందన్నారు. చట్టాలకు లోసగులు పెట్టడం స్వాతంత్ర పూర్వం నుండి జరుగుతున్నదనీ, ఆ పరిస్థితి నేడు కొనసాగుతుందన్నారు. గ్రామ స్థాయిలోనే రైతులతో సమావేశంలో జరిపి సాదా బయినామాలు, పట్టాలు, కౌలుదార్ హక్కులు ఎలాంటి లోసగుల్లేకుండా వారసత్వ పట్టాల మార్పిడి తహసిల్దార్ రెవెన్యూ కోర్టులోని ప్రాథమిక పరిష్కల పరిష్కారాలు జరిగేటట్లు నియమాలను సవరించాలనీ డిమాండ్ చేశారు.



## భువనగిరి కాలేజీ గ్రౌండ్స్ లో క్లాసిక్ హ్యాండ్లూంస్ & హ్యాండీ క్రాఫ్ట్స్ ప్రారంబోత్సవం

**:- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి కాలేజీ గ్రౌండ్స్ లో క్లాసిక్ హ్యాండ్లూంస్ %డ% హ్యాండీ క్రాఫ్ట్ ప్రారంబోత్సవంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. మంగళవారంరోజు భువనగిరి పట్టణం లోని స్థానిక కాలేజీ గ్రౌండ్ లొ క్లాసిక్ హ్యాండ్లూంస్ %డ% హ్యాండీ క్రాఫ్ట్ ప్రారంబోత్సవంలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన వస్తువు ప్రజలు కు అందుబాటులో ఉండే విదంగా చూడాలి అని తెలిపారు మరియు యువత వ్యాపార రంగంలో ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమం లొ పోత్నక్ ప్రమోద్ కుమార్. అవైస్ చిస్తీ, అబ్దుల్ రహేమాన్. మొహమ్మద్ షా అలాం, వాసీమ్,ఒమార్,అత ఉల్లా. ఈరాపాక నర్సింహా,తదితరులు పాల్గోన్నారు.

## జర్నలిస్టుల దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ బస్వ రాజు సారయ్య

**జర్నలిస్టుల కోసమే ఈ డబుల్ బెడ్రూమ్స్ నిర్మాణం జరిగింది**

**ఇండ్లులేని పేద జర్నలిస్టులకు న్యాయం జరగాలి**

**మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య**



వరంగల్ ( వాయిస్ టుడే ) ఏప్రిల్ 22 : వరంగల్ తూర్పు నియోజకవర్గం వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా జరుగుతున్న దీక్షను మంగళవారం మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన జర్నలిస్టులతో తొమ్మిది రోజులుగా జరిగిన దీక్షల సమీకరణలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లా పాత్రికేయులతో తనకు వ్యక్తిగత సంబంధం ఉంది. ఆ అభిమానంతోనే జర్నలిస్టుల శిభిరాన్ని సందర్శించినట్లు తెలిపారు. దీక్షలు, నిరసనలు శాంతియుతంగా చేయడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని అన్నారు. జర్నలిస్టుల న్యాయం కోసం తన వంతు సహాయ సహకారాలు చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి తహాశీల్ ఆఫీసు నూతన భవనం నిర్మించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డికి పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ వినతి



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి నియోజకవర్గ వలిగొండ మండలంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాపకంగా రైతుల కోసం తీసుకోవాల్సిన భూభారతి చట్టం పై అవగాహన సదస్సుకు కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువలతో ఘనంగా సత్కరించి భువనగిరి పార్లమెంట్ హెడ్ కోటర్ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం భువనగిరి పట్టణంలో ఎన్నో ఏండ్ల చరిత్ర కలిగిన తహసిల్దార్ భవనం పూర్తిగా శిథిలా వ్యవస్థలో ఉండడంతో రెవెన్యూ ఉద్యోగస్తులు ప్రజలు కార్యాలయంలోకి వెళ్లాలంటే తీవ్రమైన భయాందోళనకు గురవుతున్నారనీ పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డికి, స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన భువనగిరి తహసిల్దార్ కార్యాలయం గత కొన్ని సంవత్సరాల నుండి పూర్తిగా శిథిలా వ్యవస్థలో పేరుకుపోయిన ఉండడంతో రెవెన్యూ ఉద్యోగస్తులు అర్జీలు తీసుకొని ప్రజలు ఆఫీసులో లోపటికి వెళ్లాలంటే తీవ్రమైన భయభ్రాంతులకు గురవుతున్నారని, గత పది సంవత్సరాల బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి మండల కేంద్రాలలో గ్రామాలలో ప్రభుత్వ నూతన కార్యాలయాలు నిర్మించడంలో పూర్తిగా విఫలం చెంది ప్రజా సమస్యలు పట్టించుకోకుండా కమిషన్ల కక్కుర్తి పడి వారి లాభార్జన కోసమే పని చేశారు తప్ప, పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించడంలో విఫలం చెందారని, ఇప్పుడైనా మన ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలని మరి ముఖ్యంగా భువనగిరి పార్లమెంట్ హెడ్ కోటర్ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన భువనగిరి పట్టణ తహసిల్దార్ కార్యాలయాన్ని నూతన భవనం వెంటనే నిర్మించాలని మంత్రి ని, స్థానిక శాసనసభ్యులు ని విన్నవించడం జరిగింది. వాళ్లు స్థానికులంగా స్పందించి వెంటనే భువనగిరి తహసిల్దార్ కార్యాలయాన్ని నూతన భవనంగా నిర్మాణం చేస్తామని,అతి త్వరలోనే భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పడిగె ల ప్రదీప్ జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ దాసరి మధు తదితరులు పాల్గొనడం జరిగిందన్నారు.

## యుపిఎస్సి ఫలితాల్లో సిఎస్బి ఐఎఎస్ అకాడమీకి సివిల్ సర్వీసెస్ ర్యాంకుల పంట

**ఐఏఎస్ ఫలితాల్లో రాణించిన అభ్యర్థులు...**

సికింద్రాబాద్, ఏప్రిల్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): యుపిఎస్సి సివిల్ సర్వీస్ పరీక్ష ఫలితాల్లో అశోక్ నగర్ లోని సిబిఎస్ ఐఎఎస్ అకాడమీకి చెందిన రావుల జయసింహ రెడ్డి 46వ ర్యాంకు సాధించగా, సాయి చైతన్య జాదవ్ 68వ స్థానంలో నిలిచారు. పదిహేను మందికి పైగా అభ్యర్థులు వేయి లోపు ర్యాంకులను దక్కించుకున్నారు. 2024 ఏడాదికి సంబంధించి సివిల్స్ ఫలితాలు వెలువడిన అనంతరం అశోక్ నగర్ లోని సి ఎస్ బి ఐఎఎస్ అకాడమీలో పెద్ద ఎత్తున సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ బాలలత మాట్లాడుతూ సమగ్ర అంశాలతో అధునాతన శిక్షణ, మెంటార్స్ పర్యవేక్షణ కారణంగానే ఉత్తమ ఫలితాలు వచ్చాయనీ చెప్పారు. పూర్తి విశ్లేషణ అనంతరం మరిన్ని ర్యాంకులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

## సివిల్ సర్వీసెస్ ఫలితాలలో ఆర్సి రెడ్డి ఐఏఎస్ స్టడీ సర్కిల్ విద్యార్థుల ప్రతిభ....




సికింద్రాబాద్, ఏప్రిల్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): సివిల్ సర్వీసెస్ ఫలితాలలో ఆర్సి రెడ్డి ఐఏఎస్ స్టడీ సర్కిల్ విద్యార్థులు 27 పై ర్యాంకులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా అశోక్ నగర్ లోని ఆర్ సి రెడ్డి ఐఏఎస్ స్టడీ సర్కిల్ లో విలేకరుల సమావేశం లోఆర్సీ రెడ్డి %ఞూూ% స్టడీ సర్కిల్ స్థాపకుడు చైర్మన్ ఆర్సీ రెడ్డి మాట్లాడారు. రవుల జయసింహ రెడ్డి ఆల్ ఇండియా ర్యాంక్ (%ూ×=%) 46వ ర్యాంక్ సాధించగా, సాయి చైతన్య జాధవ్ (%ూ×=% 68), చక్క స్నేహిత (%ూ×=% 94) మొత్తం 27 పైగా ర్యాంకులతో, 2024 ఫలితాలలో ఆర్సీ రెడ్డి ఐఏఎస్ స్టడీ సర్కిల్ మొదటి స్థానంలో నిలిచిందన్నారు.మా విద్యార్థులు వారి విజయాలకు చాలా గర్వంగా ఉందన్నారు. గ్రామీణ దిగువ మధ్యతరగతి నేపథ్యాల నుండి వచ్చి ఉత్తమమైన శిక్షణ పొందుతూ విజయాలను సాధిస్తున్నారన్నారు. ఆర్ సి రెడ్డి ఐఏఎస్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ సంఘమిత్ర మాట్లాడుతూ మా విద్యార్థుల ప్రయాణం ఇక్కడ ముగియదు ప్రతిఒక్క విజయవంతమైన అభ్యర్థితో, అన్ని ఆశావాదులు ప్రాధమిక విద్యా నాణ్యత మరియు మార్గనిర్దేశానికి అందుబాటులో ఉన్న సమాన వాతావరణాన్ని ప్రోత్సహించడానికి మా దృష్టిని మసారిస్తున్నారు. విద్యార్థుల చూపించిన అంకిత బావాన్ని కృతిభూతంలో పెట్టి, మెరుగుపరచడానికి, కొత్త పద్ధతులను అన్వేషించడానికి ప్రేరణ ఇస్తుంది అని తెలిపారు.




## విధిషా జూనియర్ కళాశాలలో విద్యార్థులు టాప్ ర్యాంకులు...

సికింద్రాబాద్, ఏప్రిల్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): కళాశాల ఏర్పడి న అనతి కాలం లోనే అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఘనత సికింద్రాబాద్, తిరుమలగిరి లోని తమ విదిశా జూనియర్ కళాశాలకు దక్కిందని కళాశాల ప్రిన్సిపాల్ చెప్పారు.

మొదటి సంవత్సరంలో బైపిసి లో 440 గాను 437 మార్కులు, ఎంపిసి లో 470 గాను 467 మార్కులు అధిక శాతం విద్యార్థులు సాధించారన్నారు. 98% ఉత్తీర్ణత, అనేక మంది విద్యార్థులు డిస్టింక్షన్లు, టాప్ ర్యాంకులు సంధించిన ఘణత, అతి తక్కువ కాలంలో అకాడమీ సెంటర్ విధిషా జూనియర్ కళాశాల తిరుమలగిరి విద్యార్థులకు సాధ్యం అయిందని పేర్కొన్నారు.



## ఇంటర్ స్టేట్ ర్యాంకు సాధించిన అడపాల హాసినికి అభినందనలు

మంగళవారం ప్రకటించిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాల్లో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి స్టేట్ లెవల్ లో సత్తా చాటిన ఖమ్మం నగరంలోని మధురానగర్ ప్రాంతానికి చెందిన చిరంజీవి అడపాల హాసిని కి కాలనీ వాసులు అభినందనలు తెలిపారు. 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమతం రామకృష్ణ ఆధ్వర్యంలో హాసిని తో కేక్ కట్ చేయించి, మిఠాయిలు పంచి హర్షం వ్యక్తం చేసారు. చదువులో మంచి ప్రతిభ కనబర్చుతూ రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం చిరంజీవి హాసిని తల్లిదండ్రులు అడపాల నాగేందర్ స్వరూపరాణి దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ నాయకులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, మేడూరు కృష్ణారావు, హాసిని నానమ్మ తాతయ్య అడపాల మహాలక్ష్మి, రామారావు, కుటుంబ సభ్యులు బెవర గౌరీ శంకర్ , విజయ లక్ష్మి, నిహిత, పొగాకు నాగేశ్వర రావు, సంధ్యారాణి, యజ్ఞిత తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో ఏవివి జూనియర్ కాలేజీ ప్రభంజనం



వరంగల్ ( వాయిస్ టుడే ) ఏప్రిల్ 22 : వరంగల్ నగరం లోని ఏవివి జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విద్యార్థి క్రాంతి మంగళవారం నాడు వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో 470 మార్కులకు గాను 462 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించాడు. కళాశాల కార్యదర్శి డాక్టర్ చందా విజయ్ కుమార్, శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, ప్రిన్సిపాల్ డాక్టర్ భుజేందర్ రెడ్డి, అధ్యాపకులు సంజీవ, డా. బరుపాటి గోపి, కొడిమ్యాల శ్రీనివాసరావు తదితర అధ్యాపక బృందం క్రాంతిని అభినందించి మున్ముందు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# వేసవి వడగాలులు నియంత్రణకు చర్యలు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ( వాయిస్ టుడే ) ఏప్రిల్ 22 : వేసవి వడగాలుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లో వేసవి వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణితో కలసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వడగాలులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. జూలై వరకు ఆశా కార్యకర్తల నుంచి జిల్లాస్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరూ అవసరమైన మేరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వడగాలుల వల్ల వచ్చే ప్రమాదాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ప్రచార బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు.

సమ్మర్‌కు సంబంధించి జిల్లా, మండలస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పట్టణాల్లో తాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. స్వచ్ఛంధ సంస్థల సహకారంతో ముఖ్యమైన పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చల్లని తాగునీరు, చాలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. సాంస్కృతిక సారధి కళాకారులతో వడగాల్పులపై ప్రచారం చేయాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రా ల్లో టీచర్ల ద్వారా గ్రామాల్లో ప్రచారం చేయాలన్నారు. ఉపాధిహామీ పనులకు సంబంధించి సమయాలను మార్చుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు,ఆర్టీసీ బస్ స్టాండ్ లలో ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలని, పశువులు సంచరించే ముఖ్య కూడలలో నీటి కుండీలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ విజయలక్ష్మి , జెడ్పి సీఈఓ రామి రెడ్డి, డిఎంహెచ్ఓ సాంబశివరావు, పిడి హౌసింగ్ గణపతి, డిసిఓ నీరజ, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారాణిలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.








## యాదాద్రిజూనియర్ కళాశాలలో విజయం సాధించిన విద్యార్థులు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాలలో యాదగిరిగుట్ట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. వార్షిక పరీక్షలలో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి మంచి ఉత్తీర్ణత సాధించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మంజుల మేడం మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 99 మంది పరీక్షకు హాజరు కాగా 71 మంది ఉత్తీర్ణులు అయ్యారు అని తెలియజేస్తూ కళాశాల ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణత శాతం 72 శాతం గా ఉందని తెలియజేశారు. అదేవిధంగా ప్రథమ సంవత్సర విద్యార్థులు 77 మంది పరీక్షకు హాజరు కాగా 20 మంది ఉత్తీర్ణులు అయ్యారని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంచి మంచి మార్కులతో టాపర్ గా నిలిచిన విద్యార్థులను అభినందించారు అదేవిధంగా కళాశాలకు మంచి ఉత్తీర్ణత శాతం తీసుకురావడానికి కృషి చేసిన అధ్యాక బృందాన్ని అభినందించారు అదేవిధంగా కళాశాలలో ఫెయిల్ అయినటువంటి విద్యార్థులకు పరీక్ష రుసుము చెల్లించడానికి ఏప్రిల్ నెల 23వ తేదీ నుండి ప్రారంభమవుతుందని అలాగే సప్లమెంటరీ పరీక్షలు వచ్చే నెల మే 22 నుంచి ప్రారంభమైతాయని తెలియజేశారు.



## కార్మిక రాజ్య స్థాపన కోసం కామ్రేడ్ లెనిన్ పోరాట స్ఫూర్తితో పోరాడుదాం

**-సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ జిల్లా నాయకులు మైదం పాణి.**

వరంగల్ ( వాయిస్ టుడే ) ఏప్రిల్ 22 : దేశంలోని పెట్టుబడి దారి, సామ్రాజ్యవాదుల దోపిడికి వ్యతిరేకంగా పీడిత, తాడిత, అణగారిన వర్గాల ప్రజలంతా ఐక్యమై కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించుకోవాలని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ జిల్లా నాయకులు మైదం పాణి పిలుపునిచ్చారు. మంగళవారం ఖిలా వరంగల్ కేంద్రంలోని పెట్రోల్ పంప్ సెంటర్ లో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో మార్క్సిస్టు మహోపాధ్యాయులు, రష్యన్ విప్లవ రథసారథి కామ్రేడ్ లెనిన్ 155 వ జయంతి, సిపిఐ (ఎం.ఎల్) 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. సందర్భంగా లెనిన్ చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మైదం పాణి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారీ వర్గాల దోపిడికి కొమ్ముకాస్తూ, పేద ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారీ కంపెనీలకు బ్యాంకు రుణాలు, ఆర్థిక రాయితీలు కల్పిస్తూ, అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు పెంచి పేద ప్రజలపై మోయలేని ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని తెలిపారు. ప్రజలంతా లెనిన్ పోరాట స్ఫూర్తితో ఉద్యమించి కుల, మత, ఆర్థిక అసమానతలు లేని సమ సమాజాన్ని స్థాపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు అంకూష్, కట్కూరి చిన్నస్వామి, రమేష్, మియాపురం రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఏకశిలా మహిళ జూనియర్ కాలేజీ విద్యార్థినికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్

వరంగల్ ( వాయిస్ టుడే ) ఏప్రిల్ 22 : వరంగల్ నగరంలోని కొత్తవాడ లోని ఏకశిలా జూనియర్ కాలేజ్ కి చెందిన ఎంపీసీ ఫస్టియర్ విద్యార్థిని పొక్కుల శ్రీ కావ్యకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 470 గాను 468 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించింది. స్టేట్ ర్యాంకు సాధించిన శ్రీ కావ్యను కాలేజీ ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి పూలబొకే తో శుభాకాంక్షలు తెలిపారు. పొక్కుల శ్రీ కావ్య నివాసము గిర్మాజీపేట శ్రీ కావ్య తండ్రి రజనీకాంత్ వృత్తి రీత్యా వరంగల్ కూరగాయల మార్కెట్ లో వ్యాపారం చేస్తుండగా , తల్లి కవిత ప్రైవేట్ స్కూల్ టీచర్ గా పని చేస్తున్నారు. కావ్యకు రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడంతో కాలేజీ అధ్యాపకులు ప్రముఖుల తోపాటు బంధువులు, శ్రేయోభిలాషులు తమ అభినందనలు తెలియజేశారు.

## ఇంటర్ ఫలితాల్లో తొర్రూరు విద్యార్థికి రాష్ట్రస్థాయి ర్యాంకు



తొర్రూరు, ఏప్రిల్ 22 వాయిస్ టుడే : ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో తొర్రూర్ కు చెందిన గడల రామ్ చరణ్ రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించాడు. హనుమకొండలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న రామ్ చరణ్ మంగళవారం తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను గడల రామ్ చరణ్ 436 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించాడు. అదేవిధంగా ఇంటర్ ఫలితాల్లో ప్రతిభా జూనియర్ కళాశాల చెందిన పలువురు విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజయదుందుభి మ్రోగించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను ఎం అంజలి అనే విద్యార్థిని 466 మార్కులు, బి శరణ్య మోలి 464 మార్కులు, జి కీర్తన 452 మార్కులు, బి దీపిక, ఎం అభినవ్ అమృత 461 మార్కులు, బి హాసిని 460 మార్కులు సాధించారు. అదేవిధంగా సిఇసి విభాగంలో దియా మండల్ 469 మార్కులు సాధించారు. కాగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఆర్ వైష్ణవి 986 మార్కులు 983 మార్కులు ఎం సోనియా 981 మార్కులు బైపిసి విభాగంలో ప్రియాంక బౌమిక్ 967 మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల డైరెక్టర్లు కేవీఎన్ ఆచార్య, కే సత్యనారాయణ రెడ్డి , శ్రవణ్ రావు, తిరుపతి తదితరులు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి తమ కళాశాల ప్రత్యేకతను మరోసారి చాటిచెప్పిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.



## స్పెలబ్రేషన్‌లో సత్తా చాటిన శ్రీ నలంద హై స్కూల్ విద్యార్థులు

వాయిస్ టుడే తొర్రూర్ ఏప్రిల్ 22 : తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక బీరప్ప నగర్ లో గల శ్రీ నలంద పాఠశాల విద్యార్థులు స్పెలబ్రేషన్ లో అత్యుత్తమ ప్రతిభతో బహుమతులను గెలుచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ ఈ పోటీలో విజేతలుగా నిలిచిన వారందరికీ అభినందనలు తెలుపుతూ, ఇలాంటి పోటీలలో పాల్గొనడం ద్వారా మరెన్నో పదజాలం నేర్చుకుని భవిష్యత్తులో ఎలాంటి పదాలను అడిగిన చెప్పే స్థాయికి కలిగి ఉంటారని, ఇటువంటి పోటీలు భవిష్యత్తులో నాంది పలుకుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, పాఠశాల డైరెక్టర్, మల్లెంపాటి శ్రీవిద్య డీజీఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ జయరాజ్, జెడిఎసి శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ దీకొండ యాకన్న, ప్రైమరీ కోఆర్డినేటర్ అశ్విని,ప్రైమరీ ఇంచార్జ పుష్ప, ప్రీ ప్రైమరీ ఇంచార్జ శ్వేతారెడ్డి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల


### అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై స్థానికంగా హర్షం




వాయిస్ టుడే తొర్రూరు ఏప్రిల్ 22: ఇంటర్ ఫలితాల్లో స్థానిక శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల సత్తా చాటింది. ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఎమ్మెల్టి ప్రథమ సంవత్సరంలో గాయాల సౌమ్య 483/500 మార్కులు సాధించగా, ఎం పి హెచ్ డబ్ల్యు ఫస్ట్ ఇయర్ లో మిడతపల్లి రమ 473 , ద్వితీయ సంవత్సరంలో బాధావత్ మమత 920 మార్కులు సాధించారు. ఎమ్మెల్టీ ప్రథమ సంవత్సరంలో వల్లాల వర్షిత 462, ద్వితీయ సంవత్సరంలో జలగం అశ్విని 809,

ఎంపీహెచ్ డబ్ల్యూ ప్రథమ సంవత్సరంలో బాధావతు అనూష 449, ఇస్లావత్ అనూష 436, బానోతు రాజేశ్వరి 435, బానోతు నందిని 429, రమావత్ మౌనిక 429 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో బాదావత్ మమత 920, హెచ్చు వైష్ణవి 900, శివరాత్రి స్రవంతి 889, జెల్ల భవ్య శ్రీ 885 మార్కులతో సత్తా చాటారు. ఈటి ద్వితీయ సంవత్సరంలో తలారి చరణ్ 808 మార్కులు సాధించారు. ఓవరాల్ గా కళాశాల 87 శాతం ఉత్తీర్ణత సాధించి ఉత్తమంగా నిలిచింది. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. విద్యార్థులను కళాశాల మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్ జాటోత్ రమేష్, వైస్ ప్రిన్సిపాల్ అశోక్, డైరెక్టర్లు మచ్చ సాగర్, భూక్యా శ్రీను లు అభినందించింది.

## మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

మధిర, ఏప్రిల్ 22 ( వాయిస్ టుడే): ఇంటర్మీడియట్ బోర్డ్ ఆఫ్ తెలంగాణ ఈరోజు రిలీజ్ చేసిన ఫలితాలలో మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల జనరల్ & ఒకేషనల్ గ్రూపులలో స్టేట్ ర్యాంకులు సాధించడం జరిగింది. సెకండ్ ఇయర్ ఎంపీసీలో M. వర్ష, తస్వీర్ ఖాన్ 9I అలాగే సెకండ్ ఇయర్ బైపిసి లో నాగ త్రీతిక్ష ఒకేషనల్ కోర్సులో రేష్మ, ,ETలో త్రివిక్రమ్ 2nd year OAలో శివరామరాజు ఓకేషనల్ CSEలో నవీన్ , అలాగే 1st year MPC నందు వై.కృత్తికా సాయి , BPCలో లిహిత భరద్వాజ్ సాధించారు. ఓకేషనల్ CSE గోవిందు సాధించినారు. కాలేజీ ఓవరాల్ గా జనరల్ లో 1%ర్ , 2అం% లలో 75% ఓకేషనల్ లో 94% సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.జైదాస్ తెలిపారు. ఈ సందర్భంగా JEE మెయిన్స్‌లోనూ మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను మరియు అధ్యాపకులను అందుకు కృషి చేసిన అధ్యాపక బృందం ను అభినందించినారు.

## యాదాద్రిలో ఉద్యోగ విరమణ వీడ్కోలు మహోత్సవం




వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు దానంతట అదే వస్తుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్లప్రగడ నిర్మల పదవి విరమణ సన్మాన సభను మంగళవారం యాదగిరిగుట్టలోని ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. 41 సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలుగా అవిశ్రాంతంగా పని చేశారని.. సెలవులు కూడా వినియోగించుకోలేదని, అంకితభావం చిత్తశుద్ధికి నిదర్శనం మీ అని కొనియాడారు. సమాజ హితం భావి పౌరులు తీర్చిదిద్దే ఉపాధ్యాయుల పట్ల గౌరవంగా ఉండాలని పేర్కొన్నారు. అంతకుముందు పద్మశ్రీ కూరెళ్ళ విఠలాచార్య మాట్లాడుతూ ఏ బడిలో పని చేస్తే ఆ బడికి వన్నె తెచ్చి .. ప్రభుత్వ పాఠశాల బలోపేతం చేశారని చెప్పారు.



# కుంభమేళంను తలపించే విధంగా రజతోత్సవ సభ

**కేసీఆర్ పాలనలో ఎక్కడలేని విధంగా సంక్షేమ పథకాలు**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తితో అన్ని వర్గాల ప్రజలు**

**సభ నిర్వహణకు సహకరిస్తున్న రైతులకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**మాజీమంత్రి తలసాని, మాజీ జీఫ్ విప్ వినయ్ భాస్కర్**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: కుంభమేళంను తరలపించే విధంగా కనివినీ ఎరగని రీతిలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ జరగబోతుంది మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈనెల ఎల్కతుర్తి లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఛీఫ్ విప్ వినయ్ భాస్కర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ దేశమే తెలంగాణ వైపు చూసేలా ఈ సభ ఉంటుందన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. కేసీఆర్ రాజీనామా చేసి మరి 2001లో తెలంగాణ కోసం పోరుబాట పట్టారని 14 ఏండ్ల పాటు తెలంగాణ ఉద్యమాన్ని నడిపారన్నారు. అన్ని వర్గాలు కేసీఆర్ వెంట నడిచాయని, కేసీఆర్ దీక్షకు భయపడి 2009లోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఇస్తామని ప్రకటించి తదనంతరం వెనక్కిపోయిందన్నారు. కొట్లాడి సాధించిన తెలంగాణ 2014లో స్వరాష్ట్రం సిద్ధించిందంటే కేసీఆర్ కారణం అని తెలిపారు. స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ 10 ఏండ్ల పాలనలో పాలనలో దేశంలో ఎక్కడా అమలు కానీ సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణలో అమలు అయ్యాయన్నారు. రైతుబంధు, రైతుబీమా పథకం వంటి పథకాలు, సంక్షేమం – అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి తెలంగాణను దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రం గా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ కి దక్కుతుందన్నారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కానీ అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారని మండిపడ్డారు. ఇప్పుడు ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, రాబోయేది గులాబీ పండుగ... కానీ ప్రజలు వారి పండుగులా భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజల నుంచి స్వచ్ఛందంగా వస్తామనే మాటలు వినిపిస్తున్నాయని తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలియజేశారు.

అనంతరం మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ సభకు సర్వం సన్నద్ధం చేస్తున్నామన్నారు. సభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు రెండు రోజులు ముందుగానే పూర్తి చేస్తామన్నారు. ప్రజలకు తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లను అందిస్తామని తెలిపారు. రైతులు సభను వారి స్థలంలో నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉన్నారని వినయ్ భాస్కర్ అన్నారు. సభకు స్వచ్ఛందంగా రైతులు 1200 ఎకరాల భూమిని ఇచ్చారని.. మరో 300 ఎకరాలిన భూమి కూడా ఇచ్చారని పేర్కొన్నారు. పార్కింగ్ కోసం 1200 ఎకరాలు వాడుతున్నామన్నారు. ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసేందుకు 2000 మంది వాలంటీర్లను ఏర్పాటు చేసుకున్నామని, సభ నిర్వహణకు సహకరిస్తున్న రైతులకు వినయ్ భాస్కర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## భూ భారతి చట్టంపై రైతులు అవగాహన పెంచుకోవాలి : జిల్లా రెవిన్యూ అధికారి పద్మ శ్రీ

### ముదిగొండలో భూ భారతి సదస్సుపై అవగాహన కార్యక్రమం విజయవంతం

ముదిగొండ మండలం ఏప్రిల్ 22 వాయిస్ టుడే : ముదిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి సదస్సు పై అవగాహన సదస్సు నవ తేజ ఫంక్షన్ హాల్ లో మండల తహశీల్దార్ సునీతా ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా రెవిన్యూ అధికారి పద్మ శ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,మధిర వ్యవసాయ సంచాలకులు రవిచంద్ర,ముదిగొండ మండల తహశీల్దార్ సునీతా ఎలిజబెత్,ముదిగొండ మండల వ్యవసాయ శాఖ అధికారి వేణు యాదవ్,స్పెషల్ ఆఫీసర్ విజయ లక్ష్మి,ఎంపీడీఓ శ్రీధర్ స్వామి, సొసైటీ చైర్మన్ సామినేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూభారతి చట్టంపై రైతులు అవగాహన పెంచుకోవాలని ఏప్రిల్ 14న భూభారతి చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలంలోపు ఈ పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అవగాహన సదస్సుల అనంతరం మే మొదటి వారంలో అధికారులు గ్రామాల వారీగా సదస్సులను ఏర్పాటు చేసి, అర్జీలు స్వీకరిస్తారని ఆధార్ కార్డులాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయిస్తారని పేర్కొన్నారు అనంతరం రైతులు అడిగిన భూ సమస్యలు సందేహాలను నివృత్తి చేస్తూ రైతులు ఇచ్చిన దరఖాస్తులను స్వీకరించి ప్రొజెక్టర్ ద్వారా హాజరైన రైతులందరికీ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో రైతులు,మండల వ్యవసాయ శాఖ అధికారులు,గ్రామ పంచాయతీ సెక్రటరీలు, పోలీస్ శాఖ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.



## ప్రపంచ సోషలిస్ట్ రాజ్య నిర్మాత వీఐ లెనిన్ 155 వ జయంతి వేడుకలు



హుజురాబాద్ ఏప్రిల్ 22 (వాయుస్ టుడే): హుజురాబాద్ మండల కేంద్రంలో ప్రపంచ సోషలిస్ట్ రాజ్య నిర్మాత కామ్రేడ్ వీఐ లెనిన్ 155వ జయంతి వేడుకల్ని హుజురాబాద్ సిపిఐ పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మర్రి వెంకట స్వామి హజరై వీఐ లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నీవాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మర్రి వెంకట స్వామి మాట్లాడుతూ వీఐ లెనిన్ అక్టోబర్ విప్లవ మహా నాయకుడని కొనియాడారు. అదేవిధంగా వీఐ లెనిన్ ప్రపథమ సోషలిస్ట్ రాజ్యనిర్మాత పేదవర్గాల కోసం అనుక్షణం తపించిన యొథులని ప్రపంచ భావితరాలకు సోషలిజం వ్యవస్థపై నిరంతరం శ్రమించిన కృషివలుడని శ్రామిక వర్గ విప్లవం మొదలుకొని పెట్టుబడి దారి విధానాన్ని అంతమొందించేందుకు కార్మిక వర్గాలకు అనుగుణంగా రాజ్యం ఉండాలి పాటుపడిన ఒక బృహత్తరమైన శక్తి వీఐ లెనిన్ అని అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు పంజాల శ్రీనివాస్ గొవిందుల రవి లంకదాసరి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# లెనిన్ పోరాట స్ఫూర్తితో సోషలిజం స్థాపనకై పోరాడుదాం!

## సి వై పుల్లయ్య పిలుపు



ఖమ్మం, ఏప్రిల్ 22 ( వాయిస్ టుడే): ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని చేరదీసి నిర్వహించిన పోరాట స్ఫూర్తితో భారతదేశంలో అశేష కార్మిక వర్గాన్ని పోరాటాలలోకి తీసుకొచ్చి విప్లవాన్ని విజయవంతం చేయడానికి పోరాటాలు నిర్వహించాలని సిపిఐ ఎంఎల్ మాస్ అయిన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సి వై పుల్లయ్య పిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మంలో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో మార్క్సిస్ట్ మహోపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ 155వజయంతి సందర్భంగా,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో లెనిన్ చిత్రపటానికి పుష్పగుచ్చాలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు సివై పుల్లయ్య పాల్గొని మాట్లాడుతూ, కామ్రేడ్ లెనిన్ యువకుడిగా, విద్యార్థిగా, అధ్యయన శీలిగా, ఉద్యమ నిర్మాతగా,వ్యూహ శిల్పిగా, విప్లవకారుడిగా, అంతిమంగా చరిత్ర అప్పటివరకు ఎరగని అరుణ రుణ సామ్యవాద మహారాజ్య నిర్మాతగా నిలిచిపోయిన మహనీయుడు లెనిన్ అని ఆయన అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమంలోనూ, సిద్ధాంత కోవిదులు సమరసేనాను లు అంటూ కనిపిస్తుంటారు గాని లేనిన్ ఈ రెండిటి మేలు కలయిక అని ఆయనన్నారు.మార్క్స్ ఎంగిల్స్ విప్లవ సిద్ధాంతాన్ని ఆక లింపు చేసి, ఆధునికరించి, అన్వయించి విజయం సాధించడమే గాక విశ్వవ్యాప్తం చేసిన విజ్ఞాన ఖని అని ఆయన అన్నారు. లెనిన్ పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశగా సామ్రాజ్యవాదమనే భావనను తీసుకొచ్చి,ద్రవ్య పెట్టుబడి రూపాలను ఆవిష్కరించి మార్క్సిస్ట్ సిద్ధాంతాన్ని సుసంపన్నం చేసిన దిశాలి అనిఆయనన్నారు. సిద్ధాంతం విజయం సాధించాలంటే ఆచరణలోకి తెచ్చే అగ్రగామి దళం లాంటి శ్రామిక వర్గ పార్టీ ఉండాలని బోధించడమే గాక,మిగిలిన పాలకవర్గ పార్టీలకు భిన్నంగా దాన్ని ఎలా నిర్మించుకోవాలో కూడా ఆచరించి చూపించిన దార్శనికుడు. అని అన్నారు. ఉద్యమ సహచరి కృప స్కయాను విప్లవపదంలో తోడుగా చేసుకున్న ప్రేమికుడు అని తన తర్వాత సోషలిజాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం స్టాలిన్ వంటి వారికి బాధ్యతలు అప్పగించి దూరంగా గడిపిన త్యాగశీలి లేనిన్ ఆయన అన్నారు. లెనిన్ బహుమక ప్రజ్ఞ అపార అధ్యయనం నిషితమైన సైదాంతక రచనలు మరెవరితోనూ పోల్చలేనివని ఘోర వంటి వారి కారణంగా విచ్చన్న చర్యలు మొదలైనాక లెనిన్ విగ్రహాలనే కూ ల్చడం యాదృచ్ఛికం కాదని ఆయన అన్నారు. కనుక లేనిని అనుసరించిన మార్గం పెట్టుబడుదారే విధానాన్ని కూల్చి దోపిడీ శక్తులను ఓడించి కార్మిక వర్గ రాజ్యం స్థాపనకై అశేష కార్మిక వర్గం రైతాంగము ప్రజలందరూ కూడా ఒక తాటి మీదికి వచ్చి లెనిన్ పోరాట స్ఫూర్తితో పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సభలో సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టీ ఝాన్సీ, పార్టీ జిల్లా నాయకులు కె అర్జున్ రావు,ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఏ వెంకన్న, ఉపాధ్యక్షులు కె శ్రీనివాస్,ఎలదండి బాబు, సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు,పగిడికత్తుల రామదాసు, కోశాధికారి ఏ శరత్,ఎస్ కె లాల్ మియా నాయకులు కె పుల్లారావు, కంకణాల శ్రీనివాస్,గోసు పుల్లయ్య ములకలపల్లి లక్ష్మినారాయన,ధరా వత్ సక్రు, బొమ్మకంటి రమేష్,కె వేణుబాబు, నూణావత్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత కమిటీలో ఎంపీ కావ్య



కాజీపేట, వాయిస్ టుడే: లోక్ సభ, రాజ్యసభ సభ్యులతో కలిసి ఏర్పాటుచేసిన మహిళా సాధికారత కమిటీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సభ్యుర్యాలుగా నియమించారు. ఈ మేరకు లోక్ సభ సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్ ఒక బులెటిన్ విడుదల చేశారు. కమిటీ చైర్ పర్సన్ గా దగ్గుబాటి పురందేశ్వరి నియమితులయ్యారు. లోక్ సభ నుండి లవ్లీ ఆనంద్ మరో 17 మంది సభ్యులు ఉన్నారు. రాజ్యసభ నుండి సంగీతా బల్వంత్ సహా 9 మంది సభ్యులు ఉన్నారు.

## విస్తృతంగా పర్యటించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి, డా.బి.కళావతి బాయి




ఖమ్మం, ఏప్రిల్ 22 ( వాయిస్ టుడే): మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి జిల్లా క్షయ వ్యాధి నివారణ కేంద్రం, జిల్లా ప్రధాన ఆసుపత్రి, శ్రీ చైతన్య కళాశాల (S.C.I.T. పొన్నెకల్ ), ఆరోగ్య ఉప కేంద్రం, గొల్లగూడెం లను క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్య సేవల పర్యవేక్షణలో భాగంగా పర్యటించారు. డి.ఎం. హెచ్. ఓ. గారితో పాటు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.చందునాయక్ కార్యక్రమాల్ని పర్యవేక్షణ చేశారు. జిల్లాలో మిషన్ ఇంద్రధనుస్సు కార్యక్రమంలో డ్రాప్ అవుట్, లెఫ్ట్ అవుట్ పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు వేసే కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిలో పిల్లలు కు టీకాలు వేస్తున్న పిల్లలను పరిశీలించారు. ప్రభుత్వ టి.బి. ఆసుపత్రిని సంధర్శించి ఓ.పి.సేవలు, లాబోరేటరీ సేవలు, పేషంట్ల రిజిస్టర్ చెక్ చేశారు. ఇన్ పేషంట్లను కలిసి వారి ఆరోగ్యపరిస్థితిని పరీక్షించారు. డాక్టర్లు చెప్పిన ప్రకారం మందులు జాగ్రత్తగా వాడాలని, ఈ మందులతో టి.బి. పూర్తిగా తగ్గిపోతుందని, మంచి పోషకాహారం తీసుకోవాలని, నిరాశ నిస్పృహ చెందకుండా మానసికంగా ప్రశాంతంగా ఉండాలని, కోలుకొని ఇంటికి వెళ్లాక మద్యం, స్మోకింగ్ మొదలైన చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పేషంట్లలకు తెలిపారు. టి.బి.నియంత్రణ కేంద్రంలో పేషంట్లకు అందిస్తున్న సేవలు, సిబ్బంది వివరాలు జిల్లా క్షయవ్యాధి నియంత్రణ అధికారి డా. వరికూటి సుబ్బారావు ను అడిగి తెలుసుకున్నారు. టి.బి. సూపర్వైజర్లు అవుట్ పేషంట్ల ఇంటికి వెళ్లి మందులు (డోస్) క్రమం తప్పకుండా సరిగ్గా వాడుతున్నారా? లేదా? పరిశీలించాలని, వారు సరైన ఆహారం తీసుకునేలా ప్రోత్సాహించాలని, వారికి హెల్త్ ఎడుకేషన్ చేయాలనీ, టి.బి.పేషంట్లకు ప్రభుత్వం అందిస్తున్న పోషణ పారితోషికం సరిగ్గా అందుతున్నాయా, లేవా విషయాలు పరిశీలించాలని తెలిపారు. ప్రధాన ఆసుపత్రి ప్రాంగణంలో వున్నా తెలంగాణ డయాగ్నోస్టిక్ హబ్ ను, పి.పి.యూనిట్ లను ఆకస్మికంగా పర్యవేక్షించారు.మెడికల్ సూపరింటెండ్ డా.ఎల్.కిరణ్, పాతలాజిస్ట్ డా.సందీప్ లతో కలిసి రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు.



## ఉత్తమ ఫలితాలు సాధించిన మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థినులు

ఖమ్మం, ఏప్రిల్ 22 ( వాయిస్ టుడే ) : మంగళవారం విడుదలైన 2024-2025 విద్యా సంవత్సర ఇంటర్మీడియట్ ఫలితాలయందు తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల ఖమ్మం గర్ల్స్ వన్ విద్యార్థినిలు రాష్ట్రస్థాయిలో ఉత్తమమైన ఫలితాలను సాధించారు .ఎంపీసీ%ఽ% బైపీసీ గ్రూపులనందు1000 మార్కులకు గాను సాలె శరణ్య 990,హసీనా 988, ఎమ్.కల్పన 985 మార్కులతో మరియు ప్రథమ సంవత్సరం %వీుజ% నందు 470 కు గాను సన్నీ 465, ఫర్జీన్ ఫిర్దోజ్, దీప్తి శ్రీ 461 మార్కులు మరియు బైపీసీ లో 440 కు గాను కుసుమ 427, గ్రీష్మ, షోను లు 425 మార్కులతో స్టేట్ ర్యాంకులతో పాటుగా రెండవ సంవత్సరంలో 31 మంది విద్యార్థినులు 900 పైగా మార్కులతో మరియు మొదటి సంవత్సరంలో 23 మంది విద్యార్థినులు 400 పైగా మార్కులతో విజయ కేతనం ఎగురవేశారని కళాశాల ప్రిన్సిపల్ చుండు అఖిల తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గురుకుల విద్యాసంస్థలలో చదువుతున్న తమ విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపల్ చుండు అఖిల, అధ్యాపక బృందం మరియు కళాశాల సిబ్బంది అభినందించారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం హుండీ లెక్కింపు

### – గత సంవత్సరం కన్నా ఎక్కువ ఆదాయం సమకూర్పు



ఇల్లందకుంట ఏప్రిల్ 22 (వాయుస్ టుడే): అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఇల్లందకుంట శ్రీరామనవమి జాతర మహోత్సవం ముగియడంతో మంగళవారం రోజు దేవస్థానంలో హుండీ లెక్కింపు నిర్వహించడం జరిగింది. ఇందులో 20 లక్షల 69 వేల ఎనిమిది వందల ఇరవై తొమ్మిది రూపాయలు ఆదాయం వచ్చిందని మరియు 12 గ్రాముల మిశ్రమ బంగారం 35 గ్రాముల మిశ్రమ వెండి 225 అమెరికన్ డాలర్లు 15 అరబ్ దిర్హామ్స్ ఒక కువైట్ దినార్ ఐదు చైనీస్ యు ఆన్ ఒక వెయ్యి జపాన్ ఇయర్స్ లు కూడా లభించినట్టు ఆలయ చైర్మన్ రామారావు తెలియజేశారు. గత సంవత్సరం తో పోల్చుకుంటే ఈ సంవత్సరం హుండీ ఆదాయం 294,250 ఎక్కువగా సమకూరిందని తెలియజేశారు. ఈ హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖ కరీంనగర్ డివిజన్ పరిశీలకులు పి.సత్యనారాయణ మరియు ఆలయ కార్యనిర్వాహణాధికారి సుధాకర్ రెనోవేషన్ కమిటీ చైర్మన్ రామారావు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ హుండీ లెక్కింపులో ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది మడిపల్లి వాలంటరీలు, శ్రీ రాజరాజేశ్వరి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు

# ధాన్య కొనుగోలు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**కలెక్టర్‌గా నేను రైతుల పక్షం.. అన్నదాతకు నష్టం కల్గితే సహించేది లేదు**

**మిల్లరు కాలయాపన చేస్తూ రైతులను ఇబ్బంది పెట్టవద్దు**

**రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలి**

**ముదిగొండ మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



ముదిగొండ మండలం ఏప్రిల్ 22 వాయిస్ టుడే : కొనుగోలు కేంద్రాలకు రైతుల వద్ద నుంచి వచ్చిన వెంటనే ధాన్యం నాణ్యత ప్రమాణాలు పరిశీలించి పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు మంగళవారం జిల్లా కలెక్టర్, ముదిగొండ మండలంలో పర్యటించారు మేడేపల్లి గ్రామంలో పిఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం బైక్ పై ప్రయాణించి ఐకేపి సమక్షంలో నడుస్తున్న కొనుగోలు కేంద్రాలలో నిర్వహణ రిజిష్టర్లు, ధాన్యం తేమశాతం, గన్నీ బ్యాగుల వివరాలు పరిశీలించారు. ధాన్యం కొనుగోలు పై పలుమార్లు మిల్లలకు సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో బోర్డు ఏర్పాటు చేసి టార్పాలిన్ పట్టాలు, గన్నీ బ్యాగులు ఎన్ని ఉన్నాయో, వివరాలు ఉంచాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన సరే రైతుల పంటల కొనుగోలు కాలయాపనపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తేమశాతం తక్కువ వచ్చినా తూకం వేయట్లేదని, లోడ్లు ఎత్తటం లేదని, తాలు పేరున 5 శాతం కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లర్ 16:38 రకం ధాన్యాన్ని తీసుకోవడం లేదని ఇవి దొడ్డు రకం బియ్యం అని అంటున్నారని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారమే తాము పంట వేశామని ఇప్పుడు ఇలా అనటం ఏమిటని రైతులు కలెక్టర్ కు విన్నవించుకున్నారు. వెంటనే సివిల్ సప్లై అధికారులతో ఫోన్లో కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు చేయని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంపై రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని మిల్లర్లు సివిల్ సప్లై అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని అన్నారు. సన్న వడ్ల క్రింద ధాన్యాన్ని పరిగణించకపోతే తమకు బోనస్ రాదని రైతులు తెలపగా, అన్ని విషయాలు పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు నాణ్యమైన ధాన్యానికి కూడా కోతలు విధించాలని ప్రయత్నిస్తే ఆయా మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులు, టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్ఫాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు తేమ రాగానే ధాన్యం కాంటా వేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటి కప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలని, అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట ముదిగొండ తహసీల్దార్ సునీతా ఎలిజబెత్, మండల వ్యవసాయ అధికారి వేణు, ఆర్ఐ వహీదా సుల్తానా , రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన డిల్లీ సెంట్రల్ యూనివర్సిటీ స్కాలర్స్

జమ్మికుంట ఏప్రిల్ 22 (వాయిస్ టుడే): జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ను మంగళవారం ఢిల్లీ సెంట్రల్ యూనివర్సిటీ కి చెందిన రిసర్చ్ స్కాలర్స్ హర్షిత, రంజని లు సందర్శించారు. రాష్ట్రంలో ఉన్న మార్కెట్ల సందర్శనలో భాగంగా జమ్మికుంట మార్కెట్ ను కూడా సందర్శించినట్లు వారు పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న- సదానందం వారిని సాదరంగా ఆహ్వానించారు, తదనంతరం వారు పత్తి మార్కెట్ యార్డ్ ను పరిశీలించి రోజువారి జరిగే క్రయ, విక్రయాల గురించి అడిగి తెలుసుకున్నారు. కాటన్ ఉత్పత్తి ఎలా జరుగుతుందని మద్దతు ధర రైతులకు ఏ విధంగా చెల్లిస్తున్నారని, జిన్నింగ్ మిల్స్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మార్కెట్ కార్యదర్శి ఆర్ మల్లేశం, పాలకవర్గ సభ్యులు ఏన్ రాజా, దీక్షిత్ తో పాటు పాల్గొన్నారు.



## చెరువులో అక్రమంగా గ్రానైట్ ఫ్యాక్టరీల వ్యర్థాలు తరలింపు



కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 22(వాయిస్ టుడే): కొత్తపల్లి మండలం కమాన్ పూర్, బావుపేట,ఎలగందల్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రానైట్ ఫ్యాక్టరీల నుండి వస్తున్న వ్యర్థాలను ఎలగంధల్ పెద్ద చెరువులోకి అక్రమంగా తరలిస్తున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని సామాజిక కార్యకర్త నాగిని శ్రీనివాస్ ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ అధ్యక్షులు మరియు కార్యదర్శులు గ్రానైట్ ఫ్యాక్టరీ నుండి వెలువడే డస్ట్ పోయకుండా తగిన చర్యలు తీసుకోవాలని, లేని యెడల సంబంధిత శాఖల ఉన్నత అధికారుల కు పిర్యాదు చేయడమే కాకుండా ఇది ఇలాగే జరుగుతే అవసరమైతే గ్రానైట్ అసోసియేషన్ ముందు నిరాహార దీక్షలు చేయుటకు గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మరియు ముదిరాజ్ సంఘము వారి ఆధ్వర్యంలో సమక్యంగా నిరాహార దీక్ష లు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## 44వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్



కరీంనగర్, ఏప్రిల్ 22(వాయిస్ టుడే): కరీంనగర్ పట్టణం 44 వ డివిజన్ శర్మనగర్,సాహేత్ నగర్ లో 20 లక్షలతో మురుగు కాల్వ మరియు సిసి రోడ్డు నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.సుడా నిధులతో నిర్మించే ఈ పనులను నెల రోజుల్లోనే పూర్తి చేస్తామని నరేందర్ రెడ్డి తెలిపారు. వర్షాకాలం ప్రారంభం అయ్యే నాటికి సుడా పరిధిలో ఉన్న అన్ని ప్రధాన అనులన్నిటినీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ మెండి శ్రీలత చంద్ర శేఖర్,మిరాజ్, మాసుం ఖాన్,డిఈ రాజేంద్ర ప్రసాద్,ఏఈ సతీష్,ముల్కల కవిత, బషీర్ భారీ, జ్యోతిరెడ్డి, కీర్తి కుమార్ పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అతి పురాతన మతం హిందూమతమే

### ప్రముఖ రచయిత వడ్డి విజయ సారధి



కరీంనగర్, ఏప్రిల్ 22(వాయిస్ టుడే): హిందూ మతం ప్రపంచంలోనే అతి పురాతన మతంగా విరసిల్లుతుందని , హిందూ మత చరిత్ర అనేక సాంప్రదాయాలు భిన్న సంస్కృతుల మీద ఆధారపడి ఉందని ప్రముఖ రచయిత వడ్డి విజయ సారధి అన్నారు.కరీంనగర్ పట్టణం మళయాల సద్గురు గీతామందిర మఠంలో సద్భావన సదస్సు నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య వక్తగా హాజరైన విజయసారధి మాట్లాడుతూ హిందూ మతం చరిత్ర భారతదేశ రాతియుగం నుండి ఉనికి చాటుతుందన్నారు.7వ శతాబ్దంలో పుట్టుకొచ్చిన ఇస్లాం కేవలము 100 సంవత్సరాల్లోనే మధ్యప్రాచ్యం అంతటా వ్యాపించిందని తెలిపారు. దీనికి ప్రధాన కారణం ఆయా దేశాలలో రాజు ఓడింపబడి అతను ఏ మతాన్ని ఆచరిస్తే,ఆ దేశ ప్రజలందరు అదే మతం స్వీకరించే పరిస్థితి ఉండేదని , కాని భారతదేశం ఇందుకు భిన్నంగా ఉండేదని ,రాజు ఓడించబడ్డప్పటికి, ప్రజలు మతం మారలేదన్నారు. హిందూ ధర్మం ఎంతో గొప్పదని, భారతదేశం అనేక సాంప్రదాయాలు భిన్న సంస్కృతుల సమన్వయంగా అనేక పునాదులతో ఏర్పడిందన్నారు. ముఖ్యంగా వేద కాలంలో హిందూ మతం , బౌద్ధమతం, జైన మతాలు విరసిల్లాయన్నారు. అనంతరం గుప్త సామ్రాజ్య కాలాన్ని పురాణాల కాలంగా పిలిచేవారని, ఈ కాలం. హిందూ మత చరిత్రలో సువర్ణ కాలంగా వ్యవహరింపబడిందని పేర్కొన్నారు. ఈ కాలంలోనే సమాఖ్య, యోగ, న్యయ, వైశేషిక , మిమాంస, వేదాంత అనే ఆరుహిందూ వేదాంత శాస్త్రాలు ఉద్భవించాయన్నారు. ఎంతో చరిత్ర కలిగిన హిందూ ధర్మాన్ని, హిందూ భావజాలాన్ని పెద్దలు తమ పిల్లలకు తమ అందించాల్సిన అవసరంఉందన్నారు.హిందూ ధర్మం ,సంస్కృతి, సంప్రదాయాలను అందించకుండా,ఆస్తులను సంపాదించటంలో, వస్తుప్రపంచంపై మక్కువ పెంచుకోవటం అనర్థాలకు మూలం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సద్భావన సదస్సు నిర్వాకులు అశోక్ రావు, ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ సిఏ.డి.నిరంజనాచారి , ఎలగందుల సత్యనారాయణ, పురప్రముఖులు పాల్గొన్నారు.



## వైఎస్ స్ఫూర్తితోనే రేవంత్ సర్కార్ ముందడుగు

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూరు, ఏప్రిల్ 22 (వాయిస్ టుడే): దివంగత మాజీ ముఖ్యమంత్రి వైస్ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తితోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి పాటుపడుతున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూర్ మండలం గంగిపల్లి, కొండపల్కల గ్రామాల్లో సింగిల్ విండ్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మహిళలను లక్షాధికారులను చేయాలన్న సంకల్పంతో పని చేయగా, ఆయన స్ఫూర్తితోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ఆశయంతో ముందుకు సాగుతున్నారన్నారు.అందులో భాగంగానే మహిళలను అన్నిరంగాల్లో ఆర్థికాభివృద్ధి సాధించేలా ప్రభుత్వం వారిని ప్రోత్సహిస్తోందన్నారు. ఆ క్రమంలోనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో మహిళలకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పథకాల్లోనూ వారికి సముచిత ప్రాధాన్యం కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు.ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ ఆర్.తిరుమల్ రెడ్డి, గంగిపల్లి సింగిల్ విండో చైర్మన్ నల్ల గోవింద్ రెడ్డి, డైరెక్టర్లు వాల అంజిత్ రావు, మాడ తిరుపతిరెడ్డి, సుధగోని తిరుపతిగౌడ్, ముల్కల సుధారాణి, పంజాల శ్రీనివాస్, మీస సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ఎం.రామకృష్ణ, దూలం దేవేంద్ర వీరస్వామి,పంజాల సంపత్, రావుల పెద్ద రవి,చిన్న రవి,సాయిరి దేవయ్య, గొల్లెన కొమురయ్య,నాగిశెట్టి రాజయ్య, కొత్తిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ రాములు, అయిత అనిత, లంబు సరిత పాల్గొన్నారు.



## భూక్య తిరుపతి నాయక్‌ను పరామర్శించిన బోయిన్పల్లి వినోద్ కుమార్

కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 22 (వాయిస్ టుడే): కొత్తపెల్లి మాజీ వైస్ ఎంపీపీ భూక్య తిరుపతి నాయక్ ఇటీవల ప్రమాదవశాత్తు కాలికి ఫ్రాక్చర్ అయి గాయపడిన విషయం తెలుసుకొని మాజీ ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయిన్పల్లి వినోద్ కుమార్ శాంతినగర్ లోని వారి స్వగృహంలో పరామర్శించారు. ప్రమాదం జరిగిన విషయాల గురించి తెలుసుకున్నారు. వారితోపాటు టిఆర్ఎస్ నాయకులు జక్కుల నాగరాజు, చాంద్ పాషా, గుర్రాల జయప్రకాశ్ రెడ్డి, రేణిగుంట రాజు, రవి నాయక్, తిరుపతి నాయక్, సలీం, సంపత్, వాజిత్, శశి పరామర్శించారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలి

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



మానాకొండూర్, ఏప్రిల్ 22 (వాయిస్ టుడే): ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల కన్నా ప్రభుత్వ పాఠశాల,కళాశాలల విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. మానకొండూర్ మండలం దేవంపల్లిలోని గురుకుల ఆశ్రమ పాఠశాలను సందర్శించి జేఈఈ మెయిన్స్ లో రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించిన విద్యార్థి ఎస్.అనురాగ్ తోపాటు జేఈఈ మెయిన్స్ లో క్వాలిఫై అయిన మరో 12 మంది విద్యార్థులను ఎమ్మెల్యే అభినందిస్తూ శాలువాలు కప్పి సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చదువుల్లో రాణిస్తున్నారనడానికి ఇక్కడి విద్యార్థులు జేఈఈ పరీక్షల్లో సాధించిన ఉత్తమ ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు. జేఈఈ మెయిన్స్ లో రాష్ట్ర స్థాయి రెండవ ర్యాంకు సాధించడం ఆషామాషీ వ్యవహారం కాదన్నారు. ర్యాంకు సాధించిన అనురాగ్ తోపాటు జేఈఈ లో క్వాలీఫై అయిన మరో 12 మంది విద్యార్థులపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. అలాగే ఉత్తమ ఫలితాల సాధనకు తోడ్పడిన అద్యాపక బృందాన్ని, విద్యార్థుల తల్లిదండ్రులను కూడా ఆయన అభినందించారు.విద్యార్థులను చిన్నప్పటి నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాన్ని అధిగమించడానికి సాధన చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. క్రమశిక్షణ,పట్టుదలతో చదివితే విజయం మన సొంతమవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కోండ్ర సురేష్, దూలం దేవేంద్ర, నాగిశెట్టి రాజయ్య,బండి మల్లేశం, గుడాల మహేందర్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, జీడి శ్యామ్,బుర్ర శ్రీధర్, పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం అర్హుల జాబితా రూపొందించాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్ 22: రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో రాజీవ్ వికాసం దరఖాస్తుల పరిశీలన మార్గదర్శకాలపై సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకు మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జాబితా రూపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ఎంపీడీవోలు, బ్యాంకు మేనేజర్లు కమిటీ సభ్యులు తమ మండలాల్లోని కార్యాచరణ రూపొందించుకొని ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారి జాబితా రూపొందించాలన్నారు. క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా జరగాలని అనంతరం జిల్లా స్థాయి కమిటీకి జాబితాలో అందించాలని ఆదేశించారు. బ్యాంకర్ల సమన్వయంతో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, పట్టాదారు పుస్తకం, సదరం సర్టిఫికెట్ ఇతర ధృవీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. జనాభా ప్రాతిపదిక కలిగిన యూనిట్ల కేటాయింపు ఉంటుందని, ఒకే గ్రామంలో ఒక యూనిట్కు ఎక్కువ మంది దరఖాస్తులు చేసుకుంటే వాటిని పరిశీలించాలని, ఆయా కార్పొరేషన్ల అధికారులు దరఖాస్తుల పరిశీలన ప్రక్రియలో పాల్గొనాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ సంబంధిత యూనిట్ల స్థాపనకు ప్రజలకు అవగాహన కల్పించాలని, చేపల పెంపకం యూనిట్లను ఈ పథకం ద్వారా స్థాపించడం ద్వారా వారి యొక్క ఆర్థిక పురోగతి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా పాడి పరిశ్రమలు స్థాపనకు ప్రోత్సహించాలని ఆయన సూచించారు. యువ వికాసం అమలకు బ్యాంకర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు.

ఈ సమావేశంలో సిపిఓ సంజీవరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.




## శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి దాతలను సన్మానించరు

కామారెడ్డి వాయిస్ టుడే ఏప్రిల్ 22 : కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి 35 వ వార్డు పరిధిలోనీ కాకతీయ నగర్లో గల మండల పరిషత్ పాఠశాలలో దాతలు అందజేసిన విద్యార్థుల అవసరాలను పాఠశాల విద్యార్థులకు అందజేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అనంతరం విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వ్యయ ప్రయాసాలకు ఓర్చి ముందుకు వచ్చిన దాతలను సన్మానించడం జరిగింది.

## వరిధాన్యం కొనుగోలు వేగవంతం చెయ్యాలి

**లారీల కొరతను నివారించాలి.**

**ఐకెపి కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి.**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి**




సూర్యాపేట: ఐకెపి కేంద్రాల లో ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేసి కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో నిర్వహించిన తెలంగాణ రైతు సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసంగి పొలాలు కోసి నెల రోజులు అవుతున్నప్పటికీ ప్రభుత్వం ఆలస్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం మూలంగా కాంటాలు కాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క లారీల కొరత వల్ల ఐకెపి కేంద్రాలలో ధాన్యం తరలించేందుకు తీవ్ర ఇబ్బందులు జరుగుతున్నాయన్నారు. కాంటాలు అయినా ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. ఐకెపి కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. గన్ని బ్యాగుల కొరతను నివారించాలని కోరారు.ఐకెపి కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కాంటా వేయాలన్నారు. ఒక లారీకి13 క్వింటాల 60 కేజీలు తరుగ కింద తీసుకుంటేనే ఏ గ్రేడ్ రేటు ఇస్తామని మిల్లు యాజమాన్యులు బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల శంకర్ రెడ్డి, రైతు జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక ప్రభుత్వం

### మేడే పోస్టర్ ఆవిష్కరణ

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



చేవెళ్ల.. ఏప్రిల్ 22(వాయిస్ టుడే)సిఐటియు మొయినాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం మేడే పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ హాజరై మాట్లాడుతూ 8 గంటల పని అమలు కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకుంటూ కార్మికుల హక్కులకు నాంది పలికిన మే డే ను జయప్రదం చేయాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని వాటి రద్దు కోసం కార్మికులు పోరాడాలని, కనీస వేతనం నెలకు 26,000 ఇతర సదుపాయాలు అమలుకై ఐక్య ఉద్యమాలు చేపట్టాలని ఎనిమిది గంటల పనిని కొనసాగింపు కోసం ఉద్యమాలు చేయాలని చేవెళ్ల డివిజన్ లోని కార్మికులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను కాలరాస్తుందని స్వాతంత్రం కంటే పూర్వం ముందు నుంచి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకువచ్చి కార్మికులను బానిసలుగా మార్చుతున్నారని అన్నారు. 8 గంటల పని విధానం పోయి 12 గంటల పని అమలు చేయాలని బిజెపి ప్రభుత్వం ఆలోచిస్తుందని ఇది బడ కార్పొరేట్ల బాగుకోసం మోడీ ప్రభుత్వం ఆలోచిస్తుంది తప్ప కార్మికుల సంక్షేమం కోసం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మొయినాబాద్ మండల ఉపాధ్యక్షులు రత్నం సుధాకర్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ అధ్యక్షులు మహేందర్, రాజేందర్ ,సాయి ,లింగం చెన్నయ్య, జంగయ్య ,అంజమ్మ ,రామచందర్ , కృష్ణ , ఉస్మాన్ , శ్రీరాములు ,శివకుమార్, ప్రవీణ్ ,సుమలత ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన హెడ్ కానిస్టేబుల్ కుమారుడిని అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్ 22ఒ మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో పాల్వంచ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న లిక్కి కోటేశ్వరరావు కుమారుడు లిక్కి విశ్రుత్ 994 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు లిక్కి విశ్రుత్ ను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఉన్నత చదువులు అభ్యసించి మంచి స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లెనిన్ చూపిన మార్గంలో నడవాలి: సీపీఎం



మిర్యాలగూడ ఏప్రిల్ 22( వాయిస్ టుడే ప్రతినిధి): లెనిన్ చూపిన మార్గంలో నడవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. లెనిన్ 155 వ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో లేనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లెనిన్ పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశగా సామ్రాజ్యవాదమని భావనలను తీసుకువచ్చి ద్రవ్య పెట్టుబడి రూపాలను ఆవిష్కరించి మార్క్సిస్టు సిద్ధాంతాన్ని సుసంపన్నం చేసిన దిశాలి అన్నారు. సిద్ధాంతం విజయం సాధించాలంటే ఆచరణలోకి తెచ్చే అగ్రగామి దళం లాంటి శ్రామిక వర్గ పార్టీ ఉండాలని బోధించడమే గాక మిగిలిన పాలకవర్గ పార్టీలకు భిన్నంగా దాన్ని ఎలా నిర్మించుకోవాలో కూడా ఆచరించి చూపిన దార్శనికుడు లెనిన్ అన్నారు. దాన్ని ప్రచారంతో ఆ జనంలోకి తీసుకెళ్లేందుకు ప్రచార సాధనాలు ఉండాలని ప్రజా పత్రికల వరవడికి నాంది పలికారు.. ఇందులో ఒక్కొక్కటి చేయడానికి ఒక్క జీవితకాలం చాలదు కానీ ఇవన్నీ చేసి యాభయ్యాన పడిలోనే తుది శ్వాస విడిచిన అమరజీవి లెనిన్ అన్నారు. అయినా చెప్పిన మాటలన్నీ నేటి సమాజంలో అమలవుతున్నాయని చెప్పారు. ఆయన చెప్పిన సామ్రాజ్యవాదం ద్రవ్య పెట్టుబడి విశ్వరూపం దాల్చి ప్రపంచీకరణ పేరిట పెత్తనం చేసి ఇప్పుడు అంతర్గత సంక్షోభంలో కూరుకుపోయిన తీరు అమెరికా నుంచి తెలుగు రాష్ట్రాల్లో రొయ్యల వ్యాపారం వరకు కనిపిస్తేనే ఉందన్నారు. ఆయన మార్గంలో నడిచినప్పుడే సమ సమాజం నిర్మాణం అవుతుందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, జిల్లా నాయకులు రవి నాయక్, శశిధర్ రెడ్డి, ఆయూబ్, కోటి రెడ్డి, పథాని శ్రీను, లక్ష్మినారాయణ, పాపి రెడ్డి, పాల్గొన్నారు.

## ముగిసిన బార్ అసోసియేషన్ నామినేషన్ల ఘట్టం

హుజూర్నగర్: ఏప్రిల్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి) : ఈనెల 25వ తేదీన హుజూర్నగర్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక కొరకు జరగనున్న ఎన్నికలలో మంగళవారం సాయంత్రం నామినేషన్ల ఘట్టం ముగిసినట్లు ఎన్నికల అధికారులు ఎంఎస్ రాఘవరావు, వట్టికూటి అంజయ్యలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్ష పదవికి సాముల రాంరెడ్డి, జక్కుల వీరయ్య, నట్టే సత్యనారాయణ, కుక్కడపు బాలకృష్ణ లు ఉపాధ్యక్ష పదవికి జక్కుల నాగేశ్వరరావు, కానూరు ప్రదీప్తి, కుక్కడపు సైదులు, ప్రధాన కార్యదర్శి పదవికి చనగాని యాదగిరి, కానూరు ప్రదీప్తి, భూక్య నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి పదవికి ఆర్. వెంకట రమణారెడ్డి, కొట్టు సురేష్, మద్దుల నాగేశ్వరరావు, గ్రంథాలయ కార్యదర్శి పదవికి కొణతం శ్రీనివాసరెడ్డి, చిత్రం విశ్వనాథం, ఉదారి యాదగిరి, కోశాధికారి పదవికి ఉప్పల గోపాలకృష్ణమూర్తి, నీలం విజయదుర్గ, క్రీడల మరియు సాంస్కృతిక కార్యదర్శి పదవికి గుగులోతు వెంకటేష్ నాయక్, గొల్లగోపు నవీన్, దొంతి రెడ్డి నారాయణరెడ్డి, చనగాని మహేష్, ఐదుగురు కార్యవర్గ సభ్యుల పదవికి ధూళిపాల శ్రీనివాసరావు, కమతం నాగార్జున, బానోతు శంకర్, చిట్టిపోతుల రమేష్, రామినేని వెంకటేష్, గొట్టే ప్రశాంత్, షేక్ సైదా హుస్సేన్, షేక్ మౌలాభి నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. రేపు నామినేషన్ల పరిశీలన ఉంటుందని దాని తదుపరి నామినేషన్ ల ఉపసంహారణ, అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామని ఎన్నికల అధికారులు తెలిపారు.



## కరీంనగర్ పంచాయతీ కార్యదర్శుల శిక్షణ విజయవంతం

కరీంనగర్, ఏప్రిల్ 22 (వాయిస్ టుడే): భారత ప్రభుత్వం పరిపాలనా సంస్కరణలు మరియు ప్రజా ఫిర్యాదుల విభాగం, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు,పెన్షన్ల మంత్రిత్వ శాఖ సహకారంతో డా.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, తెలంగాణ ఏర్పాటు చేసిన సమాచార హక్కు మరియు గ్రామసభ కోసం సామర్థ్య నిర్మాణంపై కేంద్రం పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ,తెలంగాణ భాగస్వామ్యంతో కరీంనగర్ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో పంచాయతీ కార్యదర్శుల కోసం నిర్వహించనున్నరెండు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 ప్రకారం గ్రామ సభ యొక్క పాత్ర, మెరుగైన స్థానిక పాలన కోసం ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలనను ప్రోత్సహించడం,సమాచార హక్కు చట్టం మరియు స్వచ్ఛందంగా సమాచారం వెల్లడించడం ద్వారా పారదర్శకతను ప్రోత్సహించడం, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, అధికారులు,స్వయం సహాయక బృందాలు, పౌర సమాజ సంస్థలతో సమన్వయంతో గ్రామ సభలను బలోపేతం చేయడం, మహిళా- స్నేహపూర్వక గ్రామ పంచాయతీలను ప్రోత్సహించడం, మహిళా సాధికారత మరియు బాలల సంరక్షణకు సంబంధించిన ముఖ్యమైన చట్టాలు వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లాకు చెందిన 35 మంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

### ఇద్దరి రిమాండ్ : ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 22 : ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టుకొని స్టేషన్ కు తరలించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇద్దరిని రిమాండ్ కు పంపినట్లు ఎస్సై పృథ్వీదర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మంగళవారం పెట్రోలింగ్ డ్యూటీలో అనంతపల్లి గ్రామానికి వెళ్లగా అక్కడ %ం ా2 ఖూ%6856 నెంబర్ గల ట్రాక్టర్ లో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా ఇసుక ట్రాక్టర్ ను ఆపి వారి పేర్లు తెలుసుకోగా వట్టేముల కు చెందిన సయ్యద్ అలీ మరియు ఎండి చిన్న మదర్ అని వీరు వట్టెంల గ్రామం నుండి అనంతపల్లి గ్రామానికి తమ ట్రాక్టర్లు అక్రమంగా ఇసుక తరలిస్తున్నామని తెలుపగా వారిని మరియు ఇసుక ట్రాక్టర్లు పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి విచారణ అనంతరం ఇరువురిని రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. ఎవరైనా అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై కూడా క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని జైలుకు వెళ్ళవలసి వస్తుందని ఈ సందర్భంగా ఎస్సై తెలిపారు

## పదవి విరమణ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి తప్పనిసరి

### 36ఏండ్లుగా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన శారద

### ఘనంగా ఎచ్ఎం పచ్చిమట్ల శారద ఉద్యోగ విరమణ వేడుకలు




చిగురుమామిడి (వాయిస్ టుడే): ప్రభుత్వ ఉద్యోగంలో బాధ్యతాయుతంగా పని చేసినప్పుడే ప్రజల్లో తగిన గుర్తింపు ఉంటుందని, ఉద్యోగ విరమణ పొందిన ప్రతి ఒక్కరు సమాజసేవలో భాగస్వామ్యం కావాలని చిగురుమామిడి మండల విద్యాధికారి పావని పిలుపునిచ్చారు. మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పచ్చిమట్ల శారద ఉద్యోగ విరమణ వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు హాజరై మాట్లాడుతూ 36సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులకు విద్యను అందించి, వారి అభివృద్ధికి శారద ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఇందుర్తి గ్రామంతోపాటు సుల్తానాబాద్, పాలకుర్తి, నవాబుపేట, బంజరుపల్లె, ధర్మారం, పందిళ్ళ, జగ్గారావుపేట తదితర గ్రామాల పాఠశాలల్లో పిల్లలకు విద్యనందిస్తూ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని చెప్పారు. ప్రధానోపాధ్యారాలు శారద ఎంతో మందికి ఆదర్శమని ఉపాధ్యాయురాలుగా ఎంతోమంది విద్యార్థుల ఆదరాభిమానాలను చూరగొన్నారని చెప్పారు. క్రమశిక్షణ వృత్తి నిబద్ధతతో సహచర ఉద్యోగులతో పనిచేసి వృత్తి ధర్మాన్ని విజయవంతంగా పూర్తి చేశారని కొనియాడారు. శారద పురుషోత్తం రాములు జీవితం ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, అభిమానులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు జయప్రద, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు ఉషా, శారద కుమారుడు విష్ణువర్ధన్, పలు ఉపాధ్యాయ సంఘాల టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో రక్తం అందజేత

### 14వ సారి రక్త దానం చేసిన ఎర్రం ఈశ్వర్..



కామారెడ్డి వాయిస్ టుడే ఏప్రిల్ 22: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై ముంతాజ్ బేగం కు బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో పట్టణానికి చెందిన ఎర్రం ఈశ్వర్ మానవతా దృక్పథంతో స్పందించి 14 వ సారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ వేసవి కాలం కావడం వలన రక్తనిధి కేంద్రాలలో నిల్వలు లేకపోవడంతో వివిధ చికిత్సల నిమిత్తమై వచ్చిన వారికి రక్తం దొరకడం లేదని అలాంటి వారికి రక్తాన్ని అందజేయాల్సిన ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. రక్తదానం వలన ఎలాంటి బలహీనతలు ఏర్పడవని, అపోహలను విడనాడి రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు. రక్తదాత ఎర్రం ఈశ్వర్ కు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అభినందనలు తెలియజేశారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం, 23 ఏప్రిల్ 2025

## ఉత్తీర్ణత కాలేదని బాధపడకు.......
## ప్రతిభ ఉంటే మరో రంగంలో రానించవచ్చు

### టిడిపి జిల్లా నాయకులు వీరవెల్లి



పాలేరు, ఏప్రిల్ 22 (వాయిస్ టుడే ): ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తీర్ణత కాలేదని బాధపడవద్దని, ప్రతిభ ఉంటే మరో రంగంలో రాణించవచ్చని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు వీరవెల్లి నాగేశ్వరరావు ఉద్బోధించారు.మంగళవారం కూసుమంచిలో ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదపై ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.విద్యార్థులపై తల్లిదండ్రులు, బంధుమిత్రులు, సన్నిహితులు ఎగతాళి చేయవద్దని హితవుపలికారు.అనేక రంగాలలో మరిన్ని అవకాశాలు ఉన్నాయని,ఫలితాల నేపథ్యంలో ఆత్మహత్యలు లేకుండా జాగారూతతో వ్యవహారించాలని తల్లిదండ్రులను కోరారు.పరీక్ష ఫలితాలు నేపథ్యంలో విద్యార్థులు, బంధుమిత్రులు, సమన్వయం పాటించాలని పరీక్షలు అంటే ఫలితాలు మాత్రమే కాదని పిల్లల సామర్థ్యానికి పరీక్ష మాత్రమే అని పాస్ అయినా ఫెయిల్ అయినా క్షణికావేశం వద్దని సూచించారు. ఫెయిల్ అయిన వారిని దుర్భాషలాడటం, ఎగతాళి చేయడం పక్కవాడిని చూసి నేర్చుకో అనే సూటి పోటీ మాటలు వద్దని అన్నారు. ఫెయిల్ అయిన వారికి మళ్ళీ అవకాశం ఉందని ప్రోత్సహించడం వారి మీ ప్రేమగా దగ్గరకు తీసుకోవడం మంచిదన్నారు. మనం వారిని ఎగతాళి చేయడం వలన క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడడం వంటి వలన మనం జీవితాంతం బాధపడవలసి వస్తుందని హితవు చెప్పారు. చుట్టూ ఉన్న స్నేహితులు బంధుమిత్రులు పాల్గొన్నప్పుడు పక్కవారి రిజల్ట్ తో పోల్చి ఎగతాళి చేయవద్దని, ఎవరి సామర్థ్యం ఎంతో అంతే చదవగలరని అర్థం చేసుకుని ఫెయిల్ అయిన వారికి మద్దతుగా నిలువాలని కోరారు.పక్కోడికి పరీక్షలో మార్కులు ఎక్కువొచ్చాయనో ఎదురింటి అమ్మాయికి మంచి ర్యాంకు వచ్చిందనో విద్యార్థులు కుంగిపోవటం మాని నీదైన దారిలో అడుగు ముందుకు వేయడానికి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరీక్షా ఫలితాలు వ్యతిరేకంగా వచ్చాయనో, అనుకున్నన్ని మార్పులు రాలేదని కఠిన నిర్ణయాలు తీసుకునే ముందు తల్లిదండ్రులు,కుటుంబ సభ్యుల గురించి ఆలోచించాలని కోరారు. మీరు తీసుకునే నిర్ణయంలో పావు వంతు మరింత కసిగా మార్కులు సాధించి బతకడానికి చూపించాలని, మార్కులు తక్కువగా వచ్చాయని హేళన చేసే వారి నవ్వులకు భయపడటం, బాధపడటం కాదని నవ్విన నోళ్లే నిన్ను పొగిడేలా బతికి చూపించాలని ఆయన విద్యార్థులకు సూచించారు.



## పెద్దమ్మ తల్లి గుడి నూతన కమిటీ ప్రమాణస్వీకారం

### చైర్మన్‌గా బాలినేని నాగేశ్వరరావు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్ 22: పవిత్రమైన దేవాలయంలో సేవాబావంతో పనిచేస్తు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని పాల్వంచ పెద్దమ్మ తల్లి గుడి నూతన కమిటీ సభ్యులు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానానికి (పెద్దమ్మగుడి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధర్మకర్తల మండలిని నియమించగా మంగళవారం ఉదయం నూతన పాలక మండలి సభ్యులుగా భూక్యా గిరిప్రసాద్, కోరం స్వర్ణలత, బాలినేని నాగేశ్వరరావు, పెండ్లి రామయ్య, సందుపట్ల రమ్య, ధర్మరాజుల నాగేశ్వరరావు, చీకటి కార్తీక్, చెవుగాని పాపారావు, చెరుకూరి శేఖర్ బాబు, దుగ్గిరాల సుధాకర్, శనిగారపు శ్రీనివాసరావు, అడుసుమిల్లి సాయిబాబా ధర్మకర్తలుగా, ఎక్‌ఆఫిషియో సభ్యులుగా మార్తి రవికుమారశర్మ (అర్చకలు) మొత్తం 13 మందితో దేవాదాయ ధర్మాదాయ శాఖ భద్రాచలం డివిజన్ పరిశీలకులు ఈ. వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జరిగిన సమావేశంలో కమిటీ సభ్యులు చీకటి కార్తీక్ చైర్మన్ గా బాలినేని నాగేశ్వరరావు ను పేరును ప్రతిపాదించగా మిగిలిన సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించడంతో బాలినేని నాగేశ్వరరావు ను చైర్మన్ గా ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతు ఎంతో ప్రాముఖ్యత ఉన్న ఈ ఆలయంలో సేవ చేసే అదృష్టం లభించడం తమ అదృష్టమని, అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఏ లోటూ లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్య నిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి, పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్, పాల్వంచ సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ చైతన్యలో మెగా రక్తదాన శిభిరం....

పాలేరు,ఏప్రిల్ 22: (వాయిస్ టుడే ) ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లు గ్రామంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ కళావతి మాట్లాడుతూ... రక్తదానం ప్రతి మూడు నెలలకు ఒకసారి చేయవచ్చుని మీరు ఇచ్చిన రక్తం ఆపదలో ఉన్న వేరొకరి ప్రాణాలను కాపాడుతుందని తెలిపారు. ఖమ్మం మేడికల్ కళాశాల సంచాలకులు డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతు.. రక్తదానం వేరొకరి జీవితంలో వెలుగు నిలుపుతుందని తెలిపారు.

కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం రక్తదానం శిబిరం నిర్వహిస్తున్నారని, ఈ రక్తంని అవసరమైన వారికి అందజేస్తున్నామని, ప్రస్తుతం 104 మంది విద్యార్థులు రక్తదానం చేశారని, రక్తదానం చేసిన విద్యార్థులను అధ్యాపకులను, యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ... రక్తదాన శిబిరం నిర్వహించడం విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనడం,మా విద్యార్థులకి సమాజంపై ఉన్న బాధ్యతను తెలియజేస్తుందని రక్తదానం చేసిన విద్యార్థులని నిర్వాహకులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళి కృష్ణ మాట్లాడుతూ... ఇప్పటికి వరసుగా 11 సార్లు రక్తదాన శిబిరం నిర్వహించామని, రక్తదానం చేసిన విద్యార్థులని అధ్యాపకులను అభినందనలు తెలిపారు.కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ... రక్తదానం వేరొకరి జీవితంలో వెలుగు నిలుపుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐఓ చందు నాయక్, పాతాళజీ ప్రొఫెసర్ జోష్నా, కళాశాల డీన్ డాక్టర్ సుదర్శన్,ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్ , ఏవో వైశాలి,ప్రోగ్రామ్ కోర్డినేటర్ శ్రీకుమార్, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ చిరంజీవి, డాక్టర్ హరిప్రసాద్,బ్లడ్ బ్యాంకు సిబ్బంది రహీం, విద్యార్థులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.





# హేమాచలుని బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిపించాలి

**సమీక్ష సమావేశంలో అధికారులను ఆదేశించిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ**



వాయిస్ టుడే ములుగు జిల్లా బ్యూరో ఏప్రిల్ 22: మంగపేట మండలం మల్లూరు కొండపై కొలువైయున్న శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు వచ్చేనెల 8 వ తారీకు నుండి 17వ తారీకు వరకు జరగనున్నాయి.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మల్లూరు ఆలయ ప్రాంగణంలో అధికారులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. సీతక్క మాట్లాడుతూ మల్లూరు హేమాచల క్షేత్రం దట్టమైన అడవి లో పచ్చని ప్రకృతితో విరిసిల్లుతోందని అన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవ వేడుకలలో భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా సజావుగా జాతరను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు . కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం శ్రీ హేమాచల లక్ష్మి నరసింహ స్వామి కృపకు దేశంలోని తెలుగు రాష్ట్రాలే కాక పక్క రాష్ట్ర లైన చతిస్గడ్ మహారాష్ట్ర వంటి సుదూర ప్రాంతాల నుండి సైతం భక్తులు తరలి వస్తారని వారికి ఎటువంటి ఇబ్బందులు ఎదురవకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా స్త్రీల కోసం అదనపు స్థాన గదులను ఏర్పాటు చేయాలన్నారు , అంతే కాకుండా వారు దుస్తులు మార్చుకునేందుకు మరిన్ని శిబిరాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చొరవ తీసుకొని నీళ్ల విషయంలో కొరత రాకుండా జాగ్రత్త పడాలని ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు.

ఫారెస్ట్ అధికారులు కాలినడకన వచ్చే భక్తుల కోసం ఏర్పాటు చేసే పాదచారుల దారి ని పునరుద్ధరించే క్రమంలో భక్తులకు సౌకర్యార్థం దారిని ఉపయోగకరంగా తీర్చిదిద్దాలని అందుకోసం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు సహకరించాలని అన్నారు. ముఖ్యంగా పోలీసు వారు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ముందుగానే పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను ఆదేశించారు.

భక్తులు అధిక సంఖ్యలో వస్తారు గనుక భక్తుల కోసం చలువ పందిళ్ళు వేయాలని సూచించారు. అనంతరం శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ను అడిషనల్ కలెక్టర్ మహేందర్ ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి సత్యనారాయణ అర్చకులు పవనాచార్యులు, ఈశ్వర్ చంద్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి ఏఎస్పీ శివ ఉపాధ్యాయ, స్థానిక సీఐ అనుముల శ్రీనివాస్ మంగపేట ఎస్సై టివిఆర్ సూరి, జిల్లా ఫారెస్ట్ అధికారులు వైద్య శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, పంచాయితీ రాజ్ మరియు దేవాదాయ శాఖ అధికారులు కాంగ్రెస్ నాయకులు ఇరుసవడ్ల వెంకన్న అయ్యోరి యానయ్య మంగపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు మైల రాంరెడ్డి గుమ్మడి సోమయ్య, సీనియర్ నాయకులు సురేందర్ బాబు, పూజారి సమ్మయ్య, ఎర్రం గారి సురేష్ , చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మెంబర్ మురుకుట్ల నరేందర్, మారబోయిన గోవర్ధన్, గడ్డం చిరంజీవి, తాటి విజయ్, వర్ష ప్రశాంత్, గడ్డం నాగరాజు నాగేష్ గడ్డం సతీష్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫలితాలలో సత్తా చాటిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు



పాలేరు,ఏప్రిల్ 22 (వాయిస్ టుడే ): ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో తిరుమలాయ పాలెం మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ కళాశాల, తిరుమలాయపాలెం కేజీబీవీ కళాశాల, మహమ్మదాపురం గిరిజన వెల్ఫేర్ కళాశాల విద్యార్థులు ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పరీక్ష ఫలితాలలో అత్యంత ప్రతిభ చూపారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి టి.గణేష్ ఎంపీసీలో 461/470, వోకేషనల్ లో ఎస్.శాంభావి 458/500, ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థి ఎస్, కార్తీక్ ఎంపీసీలో 893/1000, ఒకేషనల్ లో ఎన్.అంజి 964/1000 మార్కులు సాధించి ఔరా అనిపించుకొన్నారు.అలాగే తిరుమలాయపాలెం మండలంలోని కేజీబీవీ కళాశాల నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని కే.లోహిత (ఎంపీసీ)445, (బైపిసి)422, ఇంటర్ రెండవ సంవత్సరం బి కుందన (ఎంపీసీ)920, బి స్పందన (బైపిసి) 833 మహమ్మదాపురం గిరిజన వెల్ఫేర్ కళాశాల 55.5 శాతం ఉత్తీర్ణత సాధించారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపడంతో విద్యార్థులను ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు,కాలేజీ కమిటీ బాధ్యులు అధ్యాపకులు అభినందించారు. పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎస్ శ్రీనివాసరావు గిరిజన వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపల్ భాస్కర్ కేజీబీవీ కళాశాల స్పెషల్ ఆఫీసర్ కె రమణకుమారి విద్యార్థులను అభినందించారు.

## గన్నవరంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వార్షికోత్సవాలు





కృష్ణా జిల్లా ప్రతినిధి(గన్నవరం) గన్నవరం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ నందు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వారోత్సవాలు లో భాగంగా జిల్లా స్థాయి సెమినార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అయ్యాజీ వేమా, ఎస్సీ మో ర్చ రాష్ట్ర అధ్యక్షులు గుడిసే దేవానంద్ విచ్చేచి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో దళితులకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు.మార్చి నెల నుండి అనేక నిధులు కేటాయించామని,నిధులు సమకూరటానికి కొంత సమయం పడుతుంది కాబట్టి త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. నరేంద్రమోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి దళితుల అభివృద్ధి కి కృషి చేస్తున్నారన్నారు...ప్రజలు సమన్వయం పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా బిజెపి అధ్యక్షులు శృత్తికొండ శ్రీ రాజా బాబు, జిల్లా ఇన్చార్జి శ్రీ ఉన్నమట్ల కపర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి శేషుకుమార్, పార్లిమెంట్ కన్వీనర్ గాంధీ, ప్రధాన కార్యదర్శి సతీష్ , సీనియర్ నాయకులు మనోజ్ కుమార్,,కార్యక్రమం 3 మెన్ కమిటీ సభ్యులు శ్రీ రాజశేఖర్, శివాజీ, విజయంద్ర,వల్లూరి చక్రవర్తి,తదితరులు,హాజరయ్యారు.

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

### రూ.30 వేలు స్వాదినం.. తొమ్మిది మంది అరెస్ట్

వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 22 హుస్నాబాద్ ప్రతినిధి సిద్దిపేట జిల్లా : హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని 4వ వార్డులో ఒక ఇంటిపై కొంత మంది పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ఆరస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అయితే పోలీసులు నిర్వహించిన తనిఖీలలో పేకాట ఆడుతూ 9 మంది పట్టువడగా వారిని అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారి వద్ద నుండి రూ 30వేలు స్వాదీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చూస్తూ ఊరుకోబోమని వారు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి కార్యక్రమాలకు ఎవరు పాల్పడినా పల్పడినట్లు తెలిసిన వారు 100 లేదా 8712667352 నం బర్లకు సంప్రదించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.



## సింగరేణి - ఆర్ వి ఎన్ ఎల్ ఒప్పందం ఫెడరల్ స్ఫూర్తికి నిదర్శనం

**రాష్ట్రాల పరస్పర సహకారంతో ఇంధన రంగంలో విప్లవం**

**వచ్చే నెల 2వ వారంలో సింగరేణి థర్మల్ ప్లాంట్కు శంకుస్థాపన**

**రాజస్థాన్ తో ఒప్పందంలో భాగంగా ఏర్పాట్లు**

**త్వరలో సంయుక్త భాగస్వామ్య కంపెనీ ఏర్పాటు, ఎండీ నియామకం పూర్తి**

**రాజస్థాన్ విద్యుత్ శాఖ మంత్రి హీరాలాల్ నగర్ తో భేటీ సందర్భంగా**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్ 22: దేశంలో ఇంధన రంగంలో విప్లవాత్మక మార్పులకు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం అత్యంత కీలకమని, ఇందుకు తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి, రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ మధ్య ఇటీవల జరిగిన 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు ఒప్పందమే గొప్ప నిదర్శనమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. తెలంగాణ– రాజస్థాన్ మధ్య గతంలో చేసుకున్న సోలార్, థర్మల్ విద్యుత్ ఒప్పందాలను ముందుకు తీసుకువెళ్లే క్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి హీరాలాల్ నగర్ తో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు మంగళవారం సాయంత్రం భేటీ అయ్యారు.

తెలంగాణ, రాజస్థాన్ ప్రభుత్వ రంగ సంస్థల మధ్య జరిగిన ఒప్పందం ఫెడరల్ స్ఫూర్తికి గొప్ప నిదర్శనమని పేర్కొంటూ దీన్ని వీలైనంత త్వరగా ముందుకు తీసుకెళ్లేలా ఈ సమావేశంలో కీలక నిర్ణయాలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. ముఖ్యంగా ఒప్పందంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో నెలకొల్పనున్న 1600 మెగావాట్ల థర్మల్ ప్లాంట్లలో ఒకటైన సింగరేణి 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణపు పనులకు వచ్చే నెల రెండో వారంలో శంకుస్థాపన చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఈ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించిన బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన బీహెచ్ ఈ ఎల్కు అప్పగించిన విషయాన్ని గుర్తుచేశారు. అలాగే 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు కోసం చేసుకున్న ఒప్పందంలో భాగంగా ఇరు కంపెనీలు సంయుక్త భాగస్వామ్య కంపెనీని నెలకొల్పడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఇప్పటికే జాయింట్ వెంచర్ కంపెనీ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని పేర్కొన్నారు.

అలాగే రాజస్థాన్ లో ఏర్పాటు చేయనున్న 1500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల కోసం భూ పరిశీలన ఒక సారి పూర్తయిందని, మరో సారి అధికారుల బృందం అక్కడికి వెళ్లి ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఇరు రాష్ట్రాల్లోని భౌగోళిక పరిస్థితులను గొప్ప అవకాశంగా మార్చుకోవడానికి చేసుకున్న ఈ ఒప్పందంలో పేర్కొన్న విధంగా విద్యుత్ ప్లాంట్లను వీలైనంత త్వరగా ఏర్పాటు చేయడం ద్వారా ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించడానికి వీలవుతుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం రానున్న ఐదేళ్లలో హరిత ఇంధన ఉత్పత్తి దిశగా కీలకమైన నిర్ణయాలు తీసుకుంటోందని, 20 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తికి ఇప్పటికే ప్రణాళికలు రూపొందించి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్న విషయాన్ని ప్రస్తావించారు.